

ఉదయం

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

విజయవాడ సోమవారం 2-7-1973 | THE ANDHRA PATRIKA Regd. H. No. 506 | FOUNDER: DESODHARAKA K.NAGESWARA RAO | సంపుటం: 60 | సంచిక 90 | పుటలు 4 | వెల: 16 పైసలు

మాంటిస్సోరీ చదువు విద్యాలయం
(ఇంగ్లీషు & తెలుగు మీడియం),
రాజేంద్రనగర్, గుడివాడ.
నర్సరీ, 1 నుండి 7 తరగతులు
ప్రిమెట్రిక్, మెట్రిక్, X వ తరగతులు
ప్రవేశములు 25-6-73 నుండి 25-7-73 వరకు
ఆదర్శ ఉపాధ్యాయునిగా పేరుపొందిన వారి సమర్థపాలన, సుశిక్షితులైన అధ్యాపకులు, హాస్టలు, గ్రంథాలయం, ప్రయోగశాల. స్థానికులకు రిక్షా సౌకర్యము.
వివరములకు: ప్రిన్సిపాల్ & కరస్పాండెంట్

రాష్ట్ర విభజన ఒక్కటే పరిష్కార మార్గం: జై ఆంధ్ర, జై తెలంగాణా సదస్సు హెచ్చరిక

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జులై 1:

ఆంధ్రప్రదేశ్‌ను ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాలుగా విభజించడం మినహా వేరు పరిష్కారమార్గం ఏదీలేదని నేడిక్కడ జరిగిన జై ఆంధ్ర – జై తెలంగాణా సదస్సులో పలువురు కాంగ్రెసేతర నాయకులు పునరుద్ఘాటించారు.

ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి, తెలంగాణా ప్రజాసమితి ఆధ్వర్యాన జరిగిన కాంగ్రెసేతరవాదుల తొలి సదస్సు ఇదే.

ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి వాయుకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం సదస్సుప్రారంభిస్తూ, ఉభయ ప్రాంతాల ప్రజలు ఏకగ్రీవంగా విభజనను కోరుతున్నప్పటికీ, రాష్ట్రపతిపాలనను పొడిగించడం ద్వారా జాప్యం చేయాలని కేంద్రం చూస్తున్నదన్నారు. విభజన ఆంధ్రప్రదేశ్‌కేకాక, మొత్తం దేశానికే ప్రయోజనకరం కాగలదన్నారు.

శాసన మండలి సభ్యుడు, ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి అధ్యక్ష వర్గం సభ్యులు శ్రీ గొతులచున్న మాట్లాడుతూ, రాష్ట్రాన్ని తక్షణమే విభజించాలనీ, లేదా సమస్యపై ప్రజల అభిప్రాయం తెలిసికొనేందుకు శాసన సభను రద్దుచేసి, కొత్తగా ఎన్నికలను జరపాలని కోరారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ రావాడ సత్యనారాయణ స్వాగతం చెబుతూ, వెంటనే ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు చేయాలని కోరారు. ఆంధ్రలోతెలంగాణా విలీకరణను 1956లోనే తెలంగాణా ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు వ్యతిరేకించారన్నారు. ఆంధ్ర, తెలంగాణా ఉభయ ప్రాంతాలలోను వేర్పాటు ఉద్యమం చనిపోలేదన్నారు. తెలంగాణావారు పరిస్థితిని పరిశీలిస్తూ, తదుపరి ధర్మను గురించి ఆలోచిస్తున్నారనీ, బేధరతు సమైక్యత అపేక్షించక పోతే ఆంధ్రలో ఉద్యమం మరల ప్రారంభం కాగలదనీ అన్నారు.

తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ బి. సత్యనారాయణరెడ్డి సదస్సుకు అధ్యక్షత వహిస్తూ, విభజనను జాప్యం చేయడం వృథా శ్రమ కాగలదన్నారు. జనసంఘం నాయకుడు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ ప్రభృతులు కూడా వెంటనే రాష్ట్రాన్ని విభజించాలని కోరారు.

విశ్వనాథం ప్రసంగం

ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాలను ఏర్పాటు చేయడంలోని మాతృకాలయోజన, జాప్యం చేసినా ప్రధానమంత్రితప్పుటడుగువేసినట్లేకాగలదనీ, శ్రీమతిగాంధి అనుసరిస్తున్న పద్ధతులు అందరికీ నష్టదాయకమనీ ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి అధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథం హెచ్చరించారు.

ఆంధ్ర– తెలంగాణా ప్రజలు ప్రత్యేక రాష్ట్రాలు ఏర్పడాలని ప్రగాఢ విశ్వాసంతో ఉన్నారనీ, వారు తమ మనో నిశ్చయానికి కార్యరూపం ఇవ్వడానికి ఆగస్టు నాటికి సన్నాహం చేయగలరనీ శ్రీ విశ్వనాథం ఇవాళ ఉదయం ఇక్కడ జై ఆంధ్ర– జై తెలంగాణా సదస్సుకు ప్రారంభోత్సవం చేస్తూ వక్కాణించారు.

సదస్సుకు తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షులు శ్రీ బి. సత్యనారాయణరెడ్డి అధ్యక్షత వహించారు.

సరోజినీదేవి హాలులో ఈ సదస్సు జరుగుతోంది. మొదట జై ఆంధ్ర పతాకాన్ని తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షులు శ్రీ బి. సత్యనారాయణరెడ్డి, జై తెలంగాణా పతాకాన్ని ఆంధ్ర కేంద్ర కార్యాచరణసమితి అధ్యక్ష వర్గం సభ్యులు శ్రీ గొతులచున్న ఆవిష్కరించారు.

శ్రీ విశ్వనాథం తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ, ఉభయ ప్రాంతాలలోని వేర్పాటువాదులు విభజనకు ప్రధానమంత్రి అంగీకరిస్తేనే చర్చలకు వెళ్లగలరని, అయితే ఇది కాంగ్రెస్ పార్టీ సమస్య కాదని స్పష్టం చేశారు.

ముల్కీ సమస్య ఏదులలో పరిష్కారం అయ్యేది కాదని శ్రీమతి గాంధి కొన్నాళ్ల క్రితం చెప్పిన విషయాన్ని శ్రీ విశ్వనాథం ప్రస్తావించి, ఇప్పుడు పరిష్కారానికి అవసరమైన కాగితాలు ప్రధానమంత్రి మేజాబల్లపై ఉన్నాయనీ, కాబట్టి పరిష్కారం చేస్తారా, లేదా తిరిగి ఢిల్లీలోకే వెళ్లమంటారా అని ప్రశ్నించారు.

శ్రీ విశ్వనాథం తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు, "లోగడ ఆంధ్రప్రదేశ్ నాయకత్వం వలన కలిగిన విపరిణామాలు గురించి తిరగతోడుకోవడంఅనవసరం. ప్రజాభిప్రాయం ఉభయ ప్రాంతాలలోను వేర్పాటు వైపు ఉంది. ఇది నిర్వివాదం. అందుకు ఇవాళ ఇరు ప్రాంతాల వారము ఇక్కడ కలుసుకున్నాము. విభజన కావాలని ఇరు ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు. ఇప్పుడు కేంద్రానికి మనకు జగడం జరుగుతోంది. కేంద్ర నాయకులు– ప్రధానమంత్రి మినహా మిగిలినవారు నిన్న ఇక్కడకు వచ్చారు. వారు ఇక్కడకు రావడం జై ఆంధ్ర– జై తెలంగాణా సదస్సు జరగడం కేవలం కాకతాళీయం.

"వాళ్లలో వాళ్లు మాట్లాడుకుంటున్నారు. ఇది ఒక పార్టీ సమస్య ఎంతమాత్రం కాదు. ఢిల్లీనుండి వచ్చినవారు అందరికీ సంతృప్తికరమైన పరిష్కారమార్గం ఆలోచించటానికి వస్తున్నామంటున్నారు. విభజనే నిర్దిష్ట మార్గమని ప్రజలు ఉరు వెలల క్రితమే చెప్పారు. ప్రజలకు దూరమై పోయిన ఏ కొద్ది మంది చెప్పేదో వింటూ కేంద్ర నాయకులు పరిష్కారానికి ఆలోచన చేయడం దురదృష్టకరం. దీక్షిత్‌గారి సుభాషితాలు ప్రజలకు అవసరం. తాత్కాలికంగా పదవులను అధిష్ఠించి, కేంద్ర దేశీయాంగమంత్రి పదవి చేపట్టి బుద్ధి కుశలత తమకే ఉన్నదనుకోవడం

(మిగతా 4వ పేజీలో)

విద్యుద్ఘాతంవల్ల ముగ్గురి దుర్మరణం: విజయవాడలోదుస్సంఘటన

విజయవాడ, జులై 1: నేటి ఉదయం సీతారామపురంలో విద్యుద్ఘాతంవల్ల చిట్టెమ్మ అనే 45 సంవత్సరాల స్త్రీ, ఆమె కుమార్తె రాధరుక్మిణమ్మ (12) మంగయ్య (16) దుర్మరణం పాలయ్యారు.

చిట్టెమ్మ మరుగుదొడ్డికి వెడుతుండగా, అక్కడ తెగి పడివున్న విద్యుత్ తీగను ప్రమాదవశాత్తు ముట్టుకొని మరణించినదని, ఆమెను రక్షించడానికి ప్రయత్నించబోయిన కుమార్తె రాధరుక్మిణమ్మ, కొడుకు మంగయ్య కూడా మరణించారని తెలుస్తున్నది.

4 వ టౌన్ పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. గోపాలకృష్ణయ్య, ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ. రషీద్ పర్యవేక్షణలో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

——o:o——

హైదరాబాదు ఎలెక్ట్రానిక్స్ పరిశ్రమకు పంత్ శంకుస్థాపన

హైదరాబాదు, జులై 1: ఈ సమీపంలోని కుషాయ్‌గూడా వద్ద ఎలెక్ట్రానిక్స్ పరిశ్రమ భవనానికి దేశీయ వ్యవహారాలశాఖ సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్ నిన్న శంకుస్థాపన చేశారు.

శ్రీ పంత్ ఈ సందర్భంలో ప్రసంగిస్తూ, అభివృద్ధి చెందిన దేశాలు ఎలెక్ట్రానిక్స్ రంగంలో భారతదేశంకంటే కొన్నిగా మాత్రమే ముందు ఉన్నవనీ, భారతదేశం ఆ అంతరాన్ని సునాయాసంగానే భర్తీ చేయగలగాలనీ అన్నారు.

ఈ రంగంలో భారతదేశం స్వశక్తిపై ఆధారపడగలగాలని కూడా ఆయన నొక్కి చెప్పారు.

రష్యా విమానం కూలి 11 మంది మృతి

అమ్మాన్, జులై 1: సోవియెట్ విమాన సంస్థ ఎరోఫ్లోట్‌కు చెందిన ఒక టి. యు. 134 జెట్ విమానం నిన్న ఇక్కడ ఒక ఇంటిపై కూలిపోయినఫలితంగానిమానం కెప్టెన్, ఏడుగురు ప్రయాణికులు, ఇంటిలోనిముగ్గురు వ్యక్తులు దుర్మరణం పాలయ్యారని పోలీసులు ఒక ప్రకటనలో తెల్పారు.

విమానంలోని మొత్తం 79 మంది జనంలో మరో 47 మంది గాయపడ్డారు.

ఈ విమానం బీరూట్‌కు బయలుదేరి వెళ్లిన కొద్ది సేపటికే ఒక ఇంటిని ఢీకొని, ప్రేలిపోయి, మంటలు చెలరేగి రెండుముక్కలు అయింది.



బీహార్ ముఖ్యమంత్రిగా గఫూర్ పేరు ప్రకటన: అధిష్ఠానవర్గం ఆమోదం

న్యూఢిల్లీ, జులై 1: బీహార్ శాసన మండలి చైర్మన్ శ్రీ అబ్దుల్ గఫూర్, బీహారు రాష్ట్ర కాంగ్రెసు శాసన సభాపార్టీ నాయకునిగా ప్రకటించబడటంతో బీహారులో ఏర్పడివున్న రాజకీయ సంక్షోభం నేడు పరిష్కారం అయింది.

పార్టీ సభ్యుల విశ్వాసం కోల్పోయి, రాజీనామా ఇచ్చి, పదవీ విరమణ చేస్తున్న శ్రీ కేదార్ పాండే స్థానే ఇప్పుడు, శ్రీ గఫూర్ ముఖ్యమంత్రి అవుతారు.

బీహార్ శాసనసభా పక్షం నాయకునిగా శ్రీ గఫూర్ ఎంపికను ప్రధాన మంత్రిఆమోదించారనీ, నేడిక్కడ కాంగ్రెసు అధ్యక్షుని తరఫున, శ్రీ డి. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ పంచదజిత్ యాదవ్ ప్రకటించారు.

కిందటివారం అధిష్ఠానవర్గంలోని సీనియరు నాయకులంతా సుదీర్ఘంగా సంభాషణలు జరిపిన తరువాత, శ్రీ ఎల్. ఎన్. మిశ్రా, శ్రీ కేదార్ పాండే ఉభయులూ, శ్రీ గఫూర్‌ను పార్టీ నాయకునిగా, ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి పేర్కొనిన పక్షంలో, ఆయనకు మద్దతు నివ్వగలమని వాగ్దానం చేశారు.

శ్రీ పాండే స్థానే ముఖ్యమంత్రి పదవికి అభ్యర్థి విషయంలో రాష్ట్ర నాయకులు అంగీకారానికి రాలేక పోవటంతో, నాయకుని నామినేట్ చేయటానికి శాసనసభా కాంగ్రెసుపక్షం జూన్ 24 న ప్రధాన మంత్రికి అధికారం ఇచ్చింది.

పూర్తిగా ఒకవారంపాటు భారీ ఎత్తున సంప్రతింపులు జరిపి కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్‌దయాల్ శర్మ శ్రీ గఫూర్ పేరును కాంగ్రెసు కార్యవర్గం సభ్యులచేతను, ఢిల్లీలో వున్న కేంద్ర పార్లమెంటరీ బోర్డు సభ్యులచేతను ఆమోదింపచేశారు.

డాక్టర్ శర్మ నేటి ఉదయం మాస్కోకు బయలుదేరి వెళ్లారు.

శ్రీ గఫూర్‌ను బీహారు రాష్ట్ర శాసన సభా కాంగ్రెసు పార్టీ నాయకునిగా ఎంపిక చేయటం జరిగింది. శ్రీ గఫూర్ ఎంపికకి వ్రాతమూలకంగా తమ సమ్మతి తెల్పినరాష్ట్ర నాయకులు మాజీ ముఖ్యమంత్రి శ్రీ దరోగా ప్రసాద్ రాయ్, శ్రీ రామ్ లఖన్‌సింగ్ యాదవ్, శ్రీ ఎల్. పి. సాహి, శ్రీ రామ్‌రాజా సింగ్, శ్రీమతి మనోరమా పాండే, శ్రీ జలేశ్వర్‌రామ్, శ్రీ మహమ్మద్ హుస్సేన్ (వీరంతా మాజీ మంత్రులు).

శ్రీ గఫూర్ ఎంతోకాలం గణనీయమైన సేవ, త్యాగాలు చేసిన ప్రముఖుడని వారు పేర్కొన్నారు.

శ్రీ మహమ్మదాలీజిన్నా, శ్రీ లియాకత్ అలీఖాన్ రోజులలో, అలీఘర్ ముస్లిం యూనివర్శిటీలో జరుపబడిన మత సంబంధమైన విద్వేష ప్రచారాన్ని ప్రతిఘటించిన కొద్ది మంది విద్యార్థులలో శ్రీ గఫూర్ ఒకరు. ప్రముఖ వాయకులైన రఫీ అహమ్మద్ కిద్వాయ్, డాక్టర్ సయ్యద్ మహమ్మద్, మౌలానా అబుల్ కలామ్ ఆజాద్‌లవంటివారితో కలిసి శ్రీ గఫూర్ పనిచేసివున్నారని డాక్టర్ శర్మకు పంపిన వర్తమానాలలో వారు పేర్కొన్నారు. శ్రీ గఫూర్ వయస్సు 54. సుమారు 20 ఏళ్లబట్టి ఆయన లెజిస్లేటర్‌గా వుంటున్నారు.

మాస్కో వెళ్లే ముందు తమకు డాక్టర్ శర్మ చేసిన సూచన ప్రకారం, శ్రీ యాదవ్ కేంద్ర మంత్రి శ్రీ డి. కె. బారువాతో కలిసి వెళ్లి శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకొని, ఆ తరువాత ప్రకటన చేశారు.

బీహారు తీవ్రమైన కరడుకట్టిన కుల తత్వపు రాజకీయాలకు బాగా పేరు పడింది. 1967 నుంచీ, ఇప్పుడు శ్రీ గఫూర్ ఏర్పరచే మంత్రివర్గంతో 12 మంత్రి వర్గాలు అధికారంలోకి వచ్చినట్లవుతుంది.

అధ్యాపకుల సమ్మె కొత్త కార్యక్రమం

విజయవాడ, జులై 1: విజయవాడలో ఈ నాడు జరిగిన ఆంధ్రప్రదేశ్ కళాశాల అధ్యాపక సంఘాల సమన్వయ మండలి సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శితో ప్రతినిధులు జరిపిన చర్చల సారాంశాన్ని విన్న తరువాత సమ్మె జేస్తున్న కళాశాల అధ్యాపకుల సారథ్య సంఘం భవిష్యత్తిని సమీక్షించింది. ప్రభుత్వ వైఖరిలో ఏ మార్పూలేదు మార్పులేనందువలనను సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఆసక్తి చూపనందువల్లను సమ్మెను తీవ్రతరం చేయడం తప్పదని నిర్ణయించింది. అందులో భాగంగా సారథ్య సంఘం నైజామాలంలో పూర్తిగా ఏరివేతలు, రిలే నిరాహారదీక్షలు మొదలైన కార్యాచరణ పద్ధతులను ఆవలంబించవలసినదిగా అధ్యాపకులను కోరుతున్నది.

సమ్మె చేస్తున్న అధ్యాపకులపట్ల ఆంధ్రప్రదేశ్ కళాశాల అధ్యాపక సంఘం సమన్వయ మండలి చూపిన సానుభూతితో కూడిన సదవగాహనకు న్యాయమైన కోర్కెలను బలపరచినందుకు సారథ్య సంఘం కృతజ్ఞత తెలిపింది.

అధ్యాపక సంఘాల సమన్వయ మండలి

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ కళాశాలలు, ప్రైవేటు కళాశాల అధ్యాపక సంఘాల సమన్వయ మండలి ఈ నాటి అత్యవసర సమావేశంలో జూన్ 20 నుండి తమ న్యాయసమ్మతమైన కోర్కెల సాధనకై కళాశాల అధ్యాపకులు చేస్తున్న సమ్మె పరిస్థితిని సమీక్షించింది. ఈ ప్రత్యేక అత్యవసర సమావేశంలో కన్వీనరు శ్రీ కె. జయశంకర్, తెలంగాణా ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం కన్వీనరు శ్రీ ఎస్. శ్రీధరస్వామి, హైదరాబాద్‌లో విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎం. పి. రాజగోపాల్‌తో చర్చల అనంతరం వచ్చి పాల్గొన్నారు.

సమన్వయమండలి సమ్మె చేస్తున్న ఆంధ్ర ప్రైవేటు కళాశాల అధ్యాపకులకు తమ పూర్తి మద్దతును ప్రకటిస్తూ, వారి న్యాయమైన కోర్కెలను బలపరుస్తూ, విద్యా సంవత్సరాన్ని కాపాడేందుకుగాను, వారి కోర్కెలకు వెంటనే అంగీకరించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది.

ఇటీవల ప్రభుత్వం చేసిన, అసంతృప్తికరమైన ప్రకటనలవల్ల ప్రజలలో వ్యాపించిన అపోహలను గందరగోళాన్ని తొలగించే ఉద్దేశంతో, సమ్మె చేస్తున్న అధ్యాపకుల ముఖ్యమైన డిమాండులను ఈ క్రింది విధంగా వివరిస్తున్నది.

1. గ్రాంటుల విడుదలతో సంబంధం లేకుండా, ఒకవైపు జీతం యిచ్చేందుకు విఫలమైన మేనేజిమెంట్లు ఉన్న కళాశాలల్లో అధ్యాపకులకు ప్రభుత్వమే నేరుగా నిరవధికంగా శాశ్వతంగా జీతాలు చెల్లించాలి. 2. ప్రభుత్వ సహాయానికి అర్హతి పొందిన అన్ ఎయిడెడ్ కళాశాలకు నూరుశాతం సంపూర్ణ ఆర్థిక సహాయం అందజేయాలి. 3. ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు, యింకా యితరవర్గాల ఉపాధ్యాయులతో పాటుగా ప్రైవేటు కళాశాల అధ్యాపకులకు యింటి అద్దె అలవెన్సువర్తింపజేయాలి. వేతనాలవిషయంలోగాని, కరువుభత్యం వగైరా విషయాలలోగాని ఏ మాత్రము పోలికలేని యూనివర్శిటీ అధ్యాపకులతో అనుబంధ కళాశాలల అధ్యాపకులను ముడిపెట్టటం అసమంజసం. 4. టైపిల్ జెనిఫిట్ స్కీమ్, అనగా పెన్షన్ వగైరా సౌకర్యాలు వర్తింపజేయాలి. 5. మాజీవీడు, యింకా ఇతర కళాశాలల్లో సంవత్సరాల తరబడి విలువ ఉన్న జీతాల బకాయిలు వెంటనే చెల్లించాలి.

సమ్మె జేస్తున్న అధ్యాపకుల కోర్కెలను పూర్తిగా బలపరుస్తూ, హైదరాబాద్‌లో అతిత్వరలోనే ప్రదర్శన నిర్వహించేందుకు సమన్వయ మండలి నిర్ణయించింది. రాష్ట్రంలోని యితర కళాశాలల అగ్నిటిలో పెద్ద ఎత్తున విరసన సమావేశాలు ఏర్పాటు చేసేందుకు కూడా నిర్ణయించబడింది. సమన్వయ మండలిలోని ఇరు ప్రాంతాల ప్రభుత్వ కళాశాల అధ్యాపకుల ప్రతినిధులు ప్రభుత్వంతోసంప్రదింపుల ద్వారా పరిష్కారమార్గాన్ని అన్వేషించేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తారు.

సమావేశానికి హాజరైన వారిలో సమన్వయ మండలి కన్వీనరు శ్రీ కె. జయశంకర్ తెలంగాణా ప్రభుత్వ కళాశాల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం కన్వీనరు శ్రీ ఎస్. శ్రీధరస్వామి ఆంధ్రప్రభుత్వ కళాశాల అధ్యాపక సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నరసింహారావు, ఆంధ్ర అనుబంధ కళాశాల అధ్యాపకసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. జె: మాణిక్యరావు ప్రభృతులు ఉన్నారు.

ఆంధ్ర సమస్యపై దీక్షితుతో వివిధ వర్గాల చర్చలు: సత్వర పరిష్కారంపై ఆశాభావం

("ఆంధ్రపత్రి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 1: ముల్కీ సమస్య పరిష్కారానికి కేంద్రం పరిశీలిస్తున్న పథకాల ఆచరణ రీత్యా ఇబ్బందులను ఎదుర్కోవలసి వుంటుందని దేశీయాంగ మంత్రి శ్రీ ఉమాశంకర్‌దీక్షిత్‌కు తాము స్పష్టం చేసినట్లు ప్రత్యేక తెలంగాణా కాంగ్రెస్ పోరు అధ్యక్షుడు డాక్టరు ఎం. చెన్నారెడ్డి ఇవాళ తెలియజేశారు.

కేంద్ర మంత్రి శ్రీ దీక్షిత్‌తో ఇవాళ ఉదయం రాజభవన్‌లో చర్చలు జరిపిన అనంతరం డాక్టర్ చెన్నారెడ్డి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, ముల్కీ సమస్య పరిష్కారానికి మరో పథకాన్ని ప్రయోగించడం కాలాన్ని వృథా చేయడమేనని తాము వివరించినట్లు పేర్కొన్నారు. ఈ సమస్యకు నవంబర్‌లో లేదా డిసెంబరులో జనవ్యాప్తీకరణ జరపడంకంటే గత్యంతరంలేదని, డాక్టర్ రెడ్డి శ్రీ దీక్షిత్‌కు తెలిపారు.

సమస్య పరిష్కారానికి ఇప్పటికైనాసేతర్వాత ప్రజాభిప్రాయం తీసుకోవచ్చుకదా అని శ్రీ దీక్షిత్ తమకు సూచించారని, అది ఆచరణ సాధ్యంకాదని తాము స్పష్టం చేశామని డాక్టర్ చెన్నారెడ్డి చెప్పారు. శ్రీ దీక్షిత్‌తో తమ సంభాషణ సంతృప్తికరంగా వున్నదనీ, ఆయన మృదువుగా సరళంగా, కార్యదీక్షతో వున్నారనీ డాక్టర్ రెడ్డి వివరించారు.

ఉద్యోగాలలో సహా అన్ని సమస్యలు గూర్చి చర్చించామని, అది క్లిష్టమైన సమస్య కాబట్టి త్వరలో పరిష్కారం కనుగొనవలసి వుంటుందనే విషయంలో ఇద్దరమూ ఏకాభిప్రాయంతో వున్నామని డాక్టర్ రెడ్డి చెప్పారు. జనవ్యాప్తీకరణ ప్రతిపాదనను శ్రీ దీక్షిత్ త్రోసిపేయలేదని ఆయన వెల్లడించారు.

ఆంధ్ర వేర్పాటువాద కాంగ్రెస్ నాయకులు శ్రీ పి. జనారెడ్డి, శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తినాయుడు, కేంద్ర మంత్రి శ్రీ దీక్షిత్‌ను కలుసుకొని రాష్ట్ర విభజన ప్రతిపాదనను పునరుద్ఘాటించారు. అయితే శ్రీ దీక్షిత్ ఆ ప్రతిపాదనను త్రోసిపేయలేదని శ్రీ జనారెడ్డి, శ్రీ కృష్ణమూర్తినాయుడు విలేఖరులతో మాట్లాడుతూ చెప్పారు.

రక్షణలు లేకుండా వాటిస్థానే పరిపాలనా సంబంధమైన ఏర్పాట్లు వుండే ఒక ప్రతిపాదన గురించి తమ అభిప్రాయాన్ని శ్రీ దీక్షిత్ అడిగారని, కేంద్రం అట్టి ప్రతిపాదన ఏదైనాచేస్తే దానిని ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ సమితి పర్యవసభ్య సమావేశం ముందు పుంచుతామని చెప్పానని శ్రీ జనారెడ్డి తెలిపారు. సాధ్యమయినంత త్వరగా ఈ సమస్య పరిష్కరించాలని కేంద్ర నాయకులు ఆతురత చెందుతున్నారు. పథకం రూపొందించడానికి ప్రయత్నిస్తున్నారు. అదేమిటో మాకు తెలియదు" అని శ్రీ జనారెడ్డి, శ్రీ కృష్ణమూర్తినాయుడు చెప్పారు.

సమైక్యవాదులతో దీక్షిత్ చర్చలు

తెలంగాణా కాంగ్రెస్ సమైక్యవాదులలోని ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. రాజమల్లు, మాజీ మంత్రులు సర్వశ్రీ జలగం వెంగళరావు, పి. నరసారెడ్డి, కె. ప్రభాకర రెడ్డి, ఎం. ఆర్. శ్యామరావు గారలు శ్రీ దీక్షిత్‌ను కలుసుకొని సమైక్య రాష్ట్రవాదాన్ని పునరుద్ఘాటించారు. అందరికీ సంతృప్తి కలిగించే పథకాన్ని కేంద్రంసూచిస్తే కట్టుబడి వుంటామని వారు శ్రీ దీక్షిత్‌కు తెలియజేశారు.

శ్రీ రాజమల్లు విలేఖరులతో మాట్లాడుతూ తమ ప్రతిపాదనలవల్ల తెలంగాణా ప్రజలకు వాస్తవమైన లాభాలు చేకూరడమే గాక, ఆంధ్రుల మనస్సులోని సందేహాలు నివృత్తి కాగలవని చెప్పారు. చెక్కుచెదరని సమైక్యత అంటే, పెద్ద మనుషుల ఒప్పందంలో వున్న రక్షణలు అన్నింటినీ విడిచిపెట్టినట్లు అర్థంకాదని శ్రీ రాజమల్లు పేర్కొన్నారు. ఈ రక్షణలు పరిపాలనా సంబంధమైన ఏర్పాట్లద్వారా కట్టుదిట్టంగా అమలు చేయవచ్చునని ఆయన అన్నారు. మాజీ మంత్రి కృష్ణారావులో సహా ఆంధ్ర ప్రాంతానికి చెందిన 22 మంది సమైక్యవాదులు శ్రీ దీక్షిత్‌ను కలుసుకొని, సమైక్యతకు కోపకారణమైన ముల్కీ నిబంధనలు, ప్రాంతీయ సంఘం, ప్రత్యేక బడ్జెట్ పోవాలని తెలియజేశారు.

ఆంధ్ర సమైక్యవాదులు సూచించిన ఒక రాజీ పథకం తెలంగాణా సమైక్యవాదుల్లోని రెండువర్గాలు సూచించిన రాజీ పథకాలు, మొత్తం మూడింటినీ క్రోడీకరించి, కేంద్రం ఒక పథకాన్ని రూపొందించాలని ఆంధ్ర సమైక్యవాదుల బృందం సూచించింది.

శ్రీ కృష్ణారావు విలేఖరులతో మాట్లాడుతూ

(మిగతా 4 వ పేజీలో)

రాష్ట్ర విభజనకు వెంటనే చర్యలు: స్వతంత్రపార్టీ విజ్ఞప్తి

విజయవాడ, జులై 1: రాష్ట్ర విభజనకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ కార్యవర్గం కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

నిన్న యిక్కడ శ్రీ సుంకర సత్యనారాయణ అధ్యక్షతన సమావేశమైన కార్యవర్గం ఒక తీర్మానం ఆమోదిస్తూ విభజన ఒక్కటే సుస్థిర పరిష్కార మార్గమని పేర్కొన్నది.

కాలవిలంబనం చేసినట్లయితే, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా, ప్రత్యేక రాష్ట్ర సాధన లక్ష్యసాధనకు తుదిపోరాటాన్ని సాగించాలన్న ఆంధ్ర ప్రజల ఆభీష్టం మరింత దృఢతరం కాగలదని ఈ తీర్మానం హెచ్చరించింది.

రాష్ట్ర విభజన చర్యలు తీసుకునేందుకు అవసరమైతే మినహా, రాష్ట్రపతి పాలన విస్తరించడానికి ఒక పార్టీ వ్యతిరేకతను ఈ సమావేశం వ్యక్తం చేసింది.

రాష్ట్ర విభజన చేయనిచో, అసెంబ్లీని రద్దుచేసి, కొత్తగా ఎన్నికలు జరపాలని ఈ తీర్మానం కోరింది.

క్రియాశీలురు జి. లచ్చన్న, బి. రత్నసభాపతి, జె. చంద్రమౌళి (ఎం. పి.), బి. వెంకటేశ్వరరెడ్డి, షేక్‌మాస్టర్, వి. శోభనాద్రీశ్వరరావు, వై. జి. రాజు, సి. హెచ్. హరినారాయణ ప్రభృతులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

ఆంధ్రసమస్యపై అందరిఅభిప్రాయం తెలుసుకున్నాను: దీక్షిత్ ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 1: ఆంధ్రప్రదేశ్ సమస్యను గూర్చి చర్య తీసుకోటానికి భారత ప్రభుత్వానికి ఇది ఎంతో అనువైన సమయమని చాలామంది చెప్పారని, చాలావరకు అందరి అభిప్రాయాలు తాము తెలుసుకున్నామని ఇక పరిస్థితి దిగజారిపోకుండా పరిష్కారం అభించే వరకు తాము విస్మరించమని భారత ప్రభుత్వ దేశీయ వ్యవహారాల మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ ఇవాళ రాజభవన్‌లో ఢిల్లీ వెళ్లేముందు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ స్పష్టంచేశారు.

ఈ సమస్య పరిష్కార విషయంలో ఆసక్తి గలవారు తమను కలుసుకున్నారని వారి అభిప్రాయాలన్ని తమకు తెలిపారని అమరిమైతే ఎవరైనా వివరణకోసమైనా తెలుసుకోవడానికి ఢిల్లీకి పిలిపించడమో, లేదా రాష్ట్రమో తప్ప ఇక తెలుసుకోవలసినది ఏమీలేదని శ్రీ దీక్షిత్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. దీక్షిత్ ప్రక్కన శ్రీ కె. సి. పంత్ ఆసీనులై వున్నారు. కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య, శ్రీ హెచ్.సి. సరీన్‌కూడా పత్రికా ప్రతినిధుల సమావేశానికి హాజరైనారు.

——o:o——

కేరళలో బియ్యం రేషన్ పెంపు సూచన

కొచ్చిన్, జులై 1: కేరళలో ప్రస్తుతం తలసరిన యిస్తున్న నాలుగు అవున్సుల బియ్యం రేషన్‌ను "అర్థజన భావిలో" ప్రభుత్వం అరు అవున్సులకు పెంచగలుగుతుందని, ఆహార మంత్రి శ్రీ పాల్.పి. మణి నేడిక్కడ చెప్పారు.

అయితే యిది తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ వాగ్దానం చేసిన బియ్యం రాకపై ఆధారపడి వుంటుందని ఆయన విలేఖరులకు తెలిపారు. ఆ రాష్ట్రం నుండి ఎంత వస్తుందో చెప్పడానికి ఆయన నిరాకరించారు.

ప్రఖ్యాత దర్శక, నిర్మాతగా పేరు పొందిన 'శక్తి సామంత్' మొదటి సారిగా 'అనురాగ్'ను తానే సమయంగా కథ వ్రాయటం, 'అనురాగ్' తన 'ఆరాధన' కటి పతంగ్'ల కంటే మిన

టెండరు నోటీసు

విజయవాడలోని బి. ఇ. ఎ. అజరయ్య హైస్కూలు కాంపౌండు గోడ్డు ప్రహరీ గోడకట్టుటకు టెండరులు జులై 15, సాయంకాలము 5 గంటల వరకు సంస కోరడమైనది. ఆ పనికి సంబంధించిన ప్లానులు వగైరా విజయవాడ-2 లోని గోపాలరెడ్డి రోడ్డులోవున్న డయోసిసన్ ఆఫీసు ప్రాపర్టి శ్రక్రటరీగారిని స్వయముగా కలిసికొని చూడ వచ్చును.

సెక్యూరిటీ డిపాజిట్టు రు. 1000/-

డబ్ల్యు. యస్ యఫ్. గాఫ్,
శ్రక్రటరీ ప్రాపర్టి కమిటీ.

రు. 100/-లకే. 4 బ్యాండ్ ట్రాన్సిస్టర్

"అమూల్య" 4 బ్యాండ్ ఆల్‌వలంట్ పోర్టబుల్-ప్రపంచంలో అందమైనది. అందరు కొనాలి, కోరతారు. మీరు అభిమాన సిలోన్, వివిధభారతి, లండన్, న్యూయార్క్, లాహోరు, దాకా వగైరా ప్రపంచపు స్టేషను లన్నియు వినబడును. అత్యంత ఆధునిక నమూనా. వగలదు. బలమైన పెర్మ్యాట్. మృదుమధురం, విస్పష్టంగా వినబడును. దీనికి మీ విరామ కాలంలో అర్డర్లు పంపి, నెలకి రు. 300 సంపాదించండి. మా ఉపకర లిటరేచరునకు నేడే వ్రాయండి

Atlas Enterprises,
2494, Kalyanpura, Delhi-6.

చంద్రికా ఆయుర్వేదిక్ టాయ్‌లెట్ సబ్బులు

ముడి పదార్థముల ధరలు, ముఖ్యంగా కొబ్బరి నూనె ధర విపరీతంగా పెరిగినందు వలన మా చంద్రికా ఆయుర్వేదిక్ టాయ్‌లెట్ సబ్బు (పెద్దది) అమ్మకపు ధరను 95 పైసల నుండి 1 రూపాయికి విధిలేక పెంచుచున్నామని మా పోషకులకు, ఖాతాదారులకు తెలియుచుటకు విచారిస్తున్నాము.

పై ధర 1-7-1973 తేదినుండి అమలులోనికి వచ్చినది.

మా శ్రేయోభిలాషులను, డీలర్లను, ఖాతాదారులను తమ సహకారమును ఎప్పటివలె ఇవ్వవలసినదిగా కోరుచున్నాము.

మేనేజర్,
చరింజాలకుట. ఎస్. ఎ. ప్రొడక్ట్స్.

Wanted experienced Engineers/ Mechanics for Mico Fuel Injection Service Station at Nellore and Bombay. Experienced persons knowing local languages apply in own handwriting stating salary expected to: INDUSTRIAL ENGINEERS, 1/155, Mount Road, Madras-2.

RADIO & TELEVISION COURSE
Leading to LONDON DIPLOMA Examinations-Excellent Employment Prospects - Our past students employed in Railways, Post&Telegraphs, Police Wireless, Civil Aviation etc.—V. S. Rajagopalan's Technical Institute Estd. 1938, Smith lane, Madras-2 (Near TVS). Prospectus Re. 1/- M. O. Phone: 86113.

ఏజెంట్లు కావలెను

074 క్యాలెండర్లకు ఆర్డర్లు సంపాదించుటకుగాను ఏజెంట్లు కావలెను. వివరాలకు:
Balan Offset Printers,
Post Box No. 179, Sivakasi.

అల్ ఇండియా రేడియో

హైదరాబాద్ జేస్ ప్రొడక్షన్ యూనిట్ వద్ద ఇంటర్నల్ ఎలక్ట్రిఫికేషన్ పనులకు సి. పి. డబ్ల్యు. డి లో గుర్తించబడిన, అర్హతగల లైసెన్సు పొందిన కంట్రాక్టర్ల నుండి మరియు ఎం. ఇ. ఎస్, రాష్ట్ర పి.డబ్ల్యు.డి. మరియు రైల్వేలలో ఆగిన తరగతులకు చెందిన కంట్రాక్టర్లనుండి సీలు వేసిన పర్సంటేజి టెండర్లను 11.7.73 సా. 3 గంటల వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎలక్ట్రిఫికేషన్), ఆలిండియా రేడియో, (ఎలక్ట్రికల్ వింగ్), సివిల్ కన్స్ట్రక్షన్ వింగ్, మండీ హౌస్ హాల్‌మెంట్స్, లిబ్బర్ రోడ్డు, న్యూఢిల్లీ వారు కోరుతున్నారు. పదరు టెండర్లు అదేరోజు సా. 3.-30 గంటలకు తెరువబడును. అందచా విలువ రు.7935/- ధరావతురు.198/- నిజంధనలు, టెండరు ఫారములను రు. 2.00 వంతున చెల్లించి, ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు దాఖరు పర్చి అన్ని పని రోజుల లోనూ సా: 4 గంటల వరకును 11.7.73 తేదీన సా: 3.30 గంటల వరకు పైన పేర్కొన్న ఆఫీసు నుండి పొందవచ్చును. (ఈ డబ్బు తిరిగి యివ్వబడదు.)

davp 690 (89) / 73

తుని మునిసిపాలిటి

టెండరు నోటీసు

1973-74 సంవత్సరమునకు కావలయు ఈ దిగువ సామాన్లు సరఫరా చేయుటకు గాను 18-7-73 తేదీ బుధవారం సాయంత్రం 3-30 గంటల వరకు కమీషనరు గారిచేగాని వారి అధికారము పొందిన వారిచేగాని సీలువేసిన టెండర్లు తీసుకొనబడి అదే రోజు సాయంత్రం 4గంటలకు అప్పటివరకు హాజరులయిన టెండరుదార్ల సమక్షమున తెరువబడును.

టెండరు షరతులు సెక్యూలు రూ 3-00 ఎం.వో. ద్వారాగాని ఆఫీసులోగాని చెల్లించి ఆఫీసు పనిచేయు వేళలలో పొందవచ్చును.

వ. నెం.	కావలయు సామాన్లు	చెల్లించవలసిన ధరావతు
1.	స్టేషనరీ సామాన్లు	రూ. 300-00
2.	A & V నంబరింగ్ బిళ్లలు	రూ. 20-00
3.	ఆక్సువని	రూ. 25-00
4.	కొబ్బరినూనె, బారుసోపులు వగైరా	రూ. 50-00

(సం) బి. శ్రీనాథరావు,
కమీషనరు.

మంగళగిరి సమితిలో

వేయి మందికి ఇళ్ళ స్థలాల పట్టాలు

మంగళగిరి, జులై 1: హరిజనులు, గిరిజనులు వేయి మందికి యీ నెలలో నివేశన స్థలాలకు పట్టాలు ఇవ్వబడుతున్నవి. నిన్న లాడే పల్లి ప్రెస్సియస్‌పాలెంలో జరిగిన హరిజనోత్సవ సభకు అధ్యక్షత వహించిన మంగళగిరి సమితి అధ్యక్షుడు శ్రీ గుజ్జల గంగాధరరెడ్డి చెప్పారు. పౌర సంబంధ శాఖాధికారి శ్రీ మురారి రామయ్య మాట్లాడారు.

స్త్రీ అధికారిణి కుమారి టి. ఆర్. తకుంతం, శ్రీమతి సుశీల, శ్రీ హెన్రీ, శిక్షణ పర్యవేక్షణ, ఆటల పోటీలు ఏర్పాటు చేశారు. శ్రీమతి భీమిరెడ్డి చిట్టెమ్మ, జనసంఘము సంధి పెట్టారు.

కళాశాలల టీచర్ల ప్రతినిధులతో చర్చ

సరీన్‌కు శ్రీరామమూర్తి విజ్ఞప్తి

హైదరాబాదు, జులై 1: ఆంధ్ర ప్రాంతంలో కళాశాలల అధ్యాపకుల సమస్యను పరిష్కరించేందుకుగాను చర్చలు జరపడానికి, అనుబంధ కళాశాలల అధ్యాపకుల సంఘం ప్రతినిధులను ఆహ్వానించవలసిందని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పి. రామమూర్తి రాష్ట్ర గవర్నర్ సరీన్‌ను కోరారు.

శ్రీ శ్రీరామమూర్తి ఒక ప్రకటన ప్రకటన చేస్తూ, 1968 ఏప్రిల్ 1వ తేదీ ముందు కాలానికి ఉపాధ్యాయులకు బకాయిలుచెల్లించే నిమిత్తం గ్రాంట్ల బకాయిలను విడుదల చేసినందుకు శ్రీ సరీన్‌ను అభినందించారు. అలాగే బకాయిల చెల్లింపునకు, ప్రావిడెంట్ ఫండ్‌లో జమకట్టవలసిందిగా ఉపాధ్యాయులకు చెప్పబడిన 50 శాతం కరువుభత్యం చెల్లింపునకు, 1968 ఏప్రిల్ 1వ తేదీ ఉత్పత్తి కొందరు ఉపాధ్యాయులకు యివ్వవలసి ఉన్న బకాయిల చెల్లింపునకుగాను ఏర్పాటుకు అవసరమైన నిధులు విడుదల చేయవలసిందని ఆయన శ్రీ సరీన్‌కు విజ్ఞప్తి చేశారు.

విజయవాడలో పజాస్వామ్య పరిరక్షణ సదస్సు

విజయవాడ, జులై 1: దేశంలో నేడు ప్రజాస్వామ్యానికి ఏ విధమైన స్థానం లేదని అక్రమం, అన్యాయం, అవినీతి, లంచగొండితనం తాండవమాడుతున్నాయని ఈ అన్యాయాలను వ్యతిరేకించడానికి ప్రజాస్వామ్య పరిరక్షణకు పూనుకొనడం ప్రజాస్వామ్యవాదుల తక్షణ కర్తవ్యమని దక్షిణ మండల ప్రజాస్వామ్య వాదుల సదస్సు అధ్యక్షులు శ్రీ తూనాటి బాలకోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు డా. ఉప్పలపాటి వెంకటరత్నంలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ సదస్సు విజయవాడలో త్వరలో నిర్వహించడానికి సన్నాహాలు జరుగుతున్నాయని అందుకు సహాయసహకారాలు అందజేయవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు. అందుకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు కేంద్ర కార్యాలయం 27-21-20 కాళేశ్వరరావు రోడ్డు, విజయవాడ-2 తో జరుపవలసిందిగా వారు కోరుతున్నారు.

మునిసిపల్ పాఠశాలలకు నూరు శాతం గ్రాంటు

ఏలూరులో శ్రీ సరీన్‌కు విజ్ఞప్తి

ఏలూరు, జులై 1: మునిసిపాలిటీలు నిర్వహించే పాఠశాలలకు మాటికి నూరు శాతం గ్రాంట్లను మంజూరు చేయాలని, ఉపాధ్యాయులకు ఉద్యమకాలానికి కూడా జీతాలు చెల్లింపు మంజూరు చేయాలని కోరుతూ జిల్లాలో వివిధ ఉపాధ్యాయ సంఘాలు శాసన మండలి సభ్యులు శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో గవర్నరు సలహాదారు శ్రీ పి. వి. సరీన్‌కు ఇచ్చిన విజ్ఞప్తి పత్రం సమర్పించారు.

1969 మార్చి 19 నుండి ఉపరిచ్ఛిన్న పెన్షన్ సభకు అనులు జరపాలని, 1961 ఏప్రిల్ 1 కి ముందు రిటైరయిన ఉపాధ్యాయులకు డి. ఎ. మంజూరు చేయాలని సెకండరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పర్చజేస్ అలవెన్సులను పునరుద్ధరించాలని కూడా ఆ విజ్ఞప్తి పత్రంలో కోరారు.

వ్యర్థ కారుల విజ్ఞప్తి

వస్త్ర నియంత్రణ తరువాత పునరావాస పథకం క్రింద స్వర్ణకారులకు కేటాయించిన యూపత్తు బుడాలను రద్దు చేయాలని విశాఖపట్నం హైదరాబాద్, ప్రొద్దుటూరులలో ప్రభుత్వ నిర్వహణలో స్వర్ణాభరణములను తయారు చేయు పర్యవేక్షణలను వెంటనే నెలకొల్పాలని కోరుతూ రాష్ట్ర స్వర్ణకార సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. వి. సి. ఇట్టాచార్య శ్రీ సరీన్‌కు సమర్పించిన విజ్ఞాపన పత్రంలో కోరారు. వృత్తులు లేని స్వర కారులకు క్షామ నివారణ నిధులనుండి తక్షణ ఆర్థిక సహాయం అందజేయాలని కూడా కోరారు.

పట్టణ కాంగ్రెసు విజ్ఞప్తి

తమిళనాడులో మాదిరిగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా మద్యనిషేధం అమలు జరపాలని, భూసంస్కరణల చట్టం వెంటనే అమలు జరపబడాలని పట్టణ కాంగ్రెసు సంఘం శ్రీ మాశెట్టి కృష్ణారావు ఆధ్వర్యంలో శ్రీ సరీన్‌ను



ధరల మార్పు

జనసంఘ్ నాయకుని విజ్ఞప్తి

బండిఘర్, జులై 1: దేవ్యాప్తంగా ఆహారధాన్యాల తీవ్రమైన కొరతను నివారించాలంటే ప్రస్తుత రాబీ పంటకు, పారసువ్వ ఖరీఫ్, రాబీ పంటలకు వెంటనే లాభసాటి అయిన సేకరణ ధరలను ప్రభుత్వం ప్రకటించాలని అఖిలభారత జనసంఘం మాండలిక సంఘటనా కార్యదర్శి శ్రీ కృష్ణలాల్‌శర్మ నేడు విజ్ఞప్తి చేశారు.

కోరింది.

నేతపనివారు

గత మూడున్నర మాసములుగా నూలు కొరతవల్ల కుటుంబ పోషణ కష్టమైన నేత పనివారికి మగ్గము 1 కి రు. 500 చొప్పున జాతీయ బ్యాంకుల ద్వారా బుణాలు 4 శాతం వడ్డీకి మంజూరు చేయాలని, ప్రాథమిక చేనేత సంఘాలకు బకాయి పడిన రిబేటు, డిస్కౌంటు మొత్తాలను కూడా వెంటనే మంజూరు చేయాలని, ఆహార ధాన్యాల చౌక డిపోలు ఏర్పరచి ప్రాథమిక చేనేత సహకార సంఘాల ద్వారా నేత పనివార్కి సరఫరా చేయాలని విజ్ఞప్తి చేస్తూ జిల్లాలోని నేయి మందికి పైగా చేనేత పారిశ్రామికులు శ్రీ సరీన్‌కు వినతిపత్రం సమర్పించారు.

స్థానిక ఎరువుల వినియోగంపై భారీఎత్తున ప్రచారం: రాష్ట్రాలకు కేంద్రం సూచన

న్యూఢిల్లీ, జులై 1: స్థానికంగా లభ్యమయ్యే ఎరువుల ఉపయోగాన్ని, నిల్వను గురించి భారీ ఎత్తున ప్రచారాన్ని ప్రారంభించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర వ్యవసాయ శాఖలో ఎరువుల అభివృద్ధి కమీషనర్ డాక్టర్ బారువా విజ్ఞప్తి చేశారు.

డాక్టర్ బారువా నిన్న ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, పంచాయితీ, బ్లాక్ ల స్థాయిలో జులై నెల ఈ ప్రచారోద్యమాన్ని ప్రారంభించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర వ్యవసాయశాఖ యిదివరకే లేఖలు వ్రాసినట్లు వెల్లడించారు. అన్ని రాజకీయ పార్టీలు పాల్గొనే ప్రజా కార్యక్రమంగా యిది ఉండాలని ఆయన పేర్కొన్నారు.

సుందరకాండ

శ్రీమద్వాల్మీకి రామాయణము

శ్రీమద్వాల్మీకి పద్మనాభ స్వామి

24 వ సర్గ

తతస్తు వినతానాన్య
రాక్షసీ భీమ దర్శనా
ఆజ్ఞాపయ తత్సీతాకారా
కరాళా నిర్లజ్జతోదరీ 20

ఆ రాక్షసస్త్రీలలో వినత అనేటి రుగల ఒక భయంకరి ముందుకి వచ్చింది. దాని పొట్ట మోకాళ్ళదాకా వేలాడుతూంది. దాని రూపు పిశాచాలన్నీ ఏకమై ఒక స్త్రీ అయినట్టున్నది. ఆ రాక్షసి సీతాదేవిని ఉద్దేశించి యిలా అన్నాది:

సీతే! సర్వాత్మనాతావత్
భర్తుస్స్నేహః ప్రదర్శితః
సర్వథాతత్కృతం భద్రే!
వ్యసనాయోపకల్పతే 21

సీతా! నీ మగనిపై నీకున్న ప్రేమ అంతా వెల్లడి చేశావు. బాగానే ఉన్నది. కాని ఇక అక్కడితో కట్టిపెట్టు. మితిమీరితే అతి దుఃఖం కలుగుతుంది. ఆ రామునిపై మమకారాన్ని వదులుకో!

(అతి సర్వత్ర వర్జయేత్. తనిసేదా కొంత హద్దు ఉండాలి. ఎక్కువ పనికి రాదు. దానివల్ల బాధ కలుగుతుంది. సామాన్య ధనవంతులకున్న సుఖం అతి ధనవంతులకు ఉండదు.)

పరితుష్టాస్మి భద్రంతే
మానుషస్తే విధిః కృతః
మమాపీతవదః పత్యా
జీవంత్యాః కురు మైథిలి! 22

మైథిలీ! ఇంతవరకూ మానవ జాతికి తగిన ధర్మాలు ఏవో పాతివ్రత్యం అలాటివి నెరవేర్చావు. సంతోషించాను. ఇక నీ మంచిని కోరి ఒకమాట చెప్తాను విను.

రావణం భజ భర్తారం
భర్తారం సర్వరక్షసాం
విక్రాంతం రూపవంతం చ
సురేశ విషవాసవమ్. 23
దక్షిణం త్యాగశీలం చ
సర్వస్య ప్రియదర్శనం
మానుషం కృపణం రామం
త్యక్త్వా రావణ మాశ్రయ 24

రాక్షస జాతికంతకూ పతియయిన రావణుణ్ణి పతిగా అంగీకరించు. ఆయన సామాన్యుడు కాడు. సాటిలేని పరాక్రమశాలి. అందానికి రెండవ మన్మథుడు, భోగాలకు అవర దేవేంద్రుడు. అన్ని విధాలా నేర్పూ, పోర్పూ గలవాడు, త్యాగానికి పెట్టినది పేరు. మన సిద్ధించినవారికి మల్లె పువ్వులాగా చల్లగా కనిపిస్తాడు. తెలిసిందా? ఇంకా రాముడో రాముడో అని ఆ దరిద్రపు రాముడికోసం ఎందుకలా ఏడుస్తావు? మా మహారాజుని ఆశ్రయించి మహారాణివై దివ్యభోగాలనుభవిస్తూ సుఖంగా కాలం వెళ్లించు.

దివ్యాంగరాగా వైదేహి!
దివ్యా భరణ భూషితా
అద్యప్రభృతి లోకానాం
సర్వేషాం ఈశ్వరీ భవ 25

దివ్య పరిమళాలు వెదజల్లే పుష్పాలతో, ఆభూషణాలంకారాలతో ధగధగలాడుతూ సర్వ లోకేశ్వరివై యీ నిమిషం నుంచీ పోయిగా అంతఃపురంలో దాసదాసీజనాల సేవలందుకుంటూ జీవితం వెళ్లించు.

అగ్నే స్వాహేవయథాజేరీ
శచీ దేవేంద్రస్య శోభనే!
కింతే రామేణ వైదేహి!
కృపణేన గతాయుషా 26

అగ్నికి స్వాహాదేవిలాగా, ఇంద్రునకు శచీదేవిలాగా మా మహారాజునకు దేవేరివై శోభించు. ఇంకా ఆ రాముడివై ఎందుకు? ఆశ! అసలు రాముడు బ్రతికి ఉన్నాడో లేడో, ఉన్నాడే అనుకుందాము. ఆ దిక్కుమాలిన మనిషి నిన్నేమి సుఖపెట్టుతాడే?

[వ శే షం]

మాఊరిసమస్య

గ్రామాధికారుల లంచగొండితనం

(10 రు లు బహుమతి పొందిన లేఖ)

మా పగిరి గ్రామంలో రైతులకు పండిన స్వల్పమైన వరి, జొన్న పంటలను మార్కెట్‌లో అమ్మకుండా గ్రామాధికారులు ఆటంకపరుస్తున్నారు. బండికి రు. 10 లంచం తీసుకుని అమ్మనిస్తున్నారు.

తుమ్మ రాయపురెడ్డి, పగిరి (గ్రా), మార్యాపేట (తా), నల్గొండ (జి), 508279.

చెడిపోయిన బోరింగులు

మా ఊరిలో బోరింగులు వున్నాయి గానీ చెడిపోయినాయి.

కె. ఆర్. యేసయ్య, ఇంటర్ విద్యార్థి, మొళ్ళదిన్నె (పో), జమ్మలమడుగు (తా), కడప (జి).

దక్షిణ రైల్వే

బోలారోట—కొచ్చిన్ హార్బర్ టర్మినస్ సెక్షన్ మీద అవసరముగా చేయవలసియున్న స్టేషనుల రీమాడలింగు, మార్గముల డబ్లింగు వగైరాల వంటి అనేక ఇంజనీరింగ్ పనులకు అడ్డుగా కాలవ్యవధి మేర్పాటు చేయుటకుగాను తేది 5-7-1973 నుండి బోలారోట — కొచ్చిన్ హార్బర్ టర్మినస్ మరియు యిందుకు సంబంధించిన సెక్షనులకు చెందిన రైళ్ల రాకపోకల వేళలు మార్పు చేయవలసినదిగా తీర్మానింపబడినది.

ఈ యోట్పాటువలన రాకపోకల వేళలలో మార్పులుచెందగల మెయిల్ /ఎక్స్‌ప్రెస్ రైళ్ల వివరములు యీక్రింద తెలియజేయబడినది. పాసింజరు రైళ్ల రాకపోకల వేళల విషయమై అయా డివిజనులే, విడివిడిగా ప్రజల రైళ్ల వేళల గూర్చి స్థానికంగా నోటిఫికేషన్ చేయబడుచున్నది.

నం: 50 మెయిల్	నం: 132 ఎక్స్‌ప్రెస్	నం: 30 ఎక్స్‌ప్రెస్	నం: 48 ఎక్స్‌ప్రెస్	నం: 26 ఎక్స్‌ప్రెస్	నం: 1 మెయిల్	నం: 5 ఎక్స్‌ప్రెస్	నం: 19 మెయిల్	నం: 41 ఎక్స్‌ప్రెస్	నం: 27 ఎక్స్‌ప్రెస్			నం: 21 మెయిల్	నం: 2 మెయిల్	నం: 6 ఎక్స్‌ప్రెస్	నం: 42 ఎక్స్‌ప్రెస్	నం: 28 ఎక్స్‌ప్రెస్	నం: 25 ఎక్స్‌ప్రెస్	నం: 47 ఎక్స్‌ప్రెస్	నం: 29 ఎక్స్‌ప్రెస్	నం: 131 ఎక్స్‌ప్రెస్	నం: 49 మెయిల్ ఎక్స్‌ప్రెస్
	13.05									పోక	గూడూరు	రాక								01.01	
	15.03									పోక	రేణిగుంట	పోక								23.33	
	|				20.20	20.00	19.20	16.25	12.25	పోక	మద్రాస్ సెంట్రల్	రాక	06.10	07.00	07.25	09.40	14.45				
	|			20.20	|	|	|	|	|	పోక	బెంగుళూరు సిటీ	రాక	|	|	|	|	—	08.55			
	19.27			23.20	00.40	00.05	23.00	30.30	16.10	రాక	జోలార్పేట	పోక	01.45	02.35	03.40	05.50	11.00	05.10			20.05
	19.35			23.40	00.52	00.17	23.10	20.45	16.20	పోక		రాక	01.35	02.20	03.25	05.40	10.50	04.50			19.37
	22.40			02.50	05.05	04.15	02.25	00.05	19.25	రాక	ఈరోడ్	పోక	21.05	21.55	23.00	01.55	07.10	01.10			16.25
	22.55			03.30	05.20	04.30	02.35	00.35	19.40	పోక		రాక	20.50	20.40	22.40	01.40	07.00	00.30			16.10
	01.05			06.00	|	07.15	04.46	02.50	22.00	రాక	కోయంబత్తూరు జంక్షన్	పోక	18.40	|	20.20	23.30	05.00	22.10			14.15
	01.15			06.20	|	07.40	04.55	03.00	22.15	పోక		రాక	18.20	|	19.55	23.20	04.50	21.55			14.05
	...			06.29	07.45	|	05.03	03.08	22.28	రాక	పొడనూరు జంక్షన్	పోక	18.08	19.35	|	23.02	04.30	21.45			...
	|			06.32	07.55	|	05.05	03.10	22.30	పోక		రాక	18.06	19.20	|	23.00	04.28	21.40			|
	|			|	|	08.30	|	|	|	రాక	మెట్టుపాలెయం	పోక	|	|	18.55	|	|	|		|
	03.30			వయా	10.05	—	వయా	వయా	00.40	రాక	పోరనూరు జంక్షన్	పోక	వయా	17.00	—	వయా	02.25	వయా			11.45
	04.10			లింక్	10.25		లింక్	లింక్	01.10	పోక		రాక	లింక్	16.35		లింక్	01.50	లింక్			11.05
	05.40			|	12.25		|	|	03.00	రాక	కాలికట్	పోక	|	14.30		|	00.10	|	—		09.35
	05.50		16.20	|	12.45		|	|	03.12	పోక		రాక	|	14.10		|	23.58	|	10.20		09.25
	10.10	మంగళూరు	|	|	17.55		|	|	07.55	రాక	మంగళూరు	పోక	|	09.00		|	19.40	|	|	మంగళూరు 05.15	
	—	రా 17.15	|	|	—		|	|	—				|	—		|	—	|	|	11.55	—
		01.05	18.15	|			|	|		రాక	పోరనూరు జంక్షన్	పోక	|			|		|	08.25	02.40		—
										పోక		రాక								08.10	02.00		10.20
04.00		02.05	18.30							రాక	ఎర్నాకులం జంక్షన్	పోక	13.25			18.05		18.22	04.57	23.02		07.10
06.35		05.10	21.35	11.50			10.15	08.20		పోక		రాక	13.15			17.55		16.12	04.47	22.52		06.55
06.45		05.30	21.45	12.00			10.25	08.35		రాక	కొచ్చిన్ హెచ్.టి.	పోక	13.05			17.45		16.00	04.35	22.35		06.40

గమనిక: నెం: 1/2 మద్రాసు—మంగళూరు మెయిళ్లు
5/6 మద్రాసు— మెట్టుపాలెం వీలగిరి ఎక్స్‌ప్రెసులు
19/20 మద్రాసు — కొచ్చిన్ మెయిళ్లు
25 26 కొచ్చిన్ — బెంగుళూరు బ్లెండ్ ఎక్స్‌ప్రెస్‌లు

నెం: 27/28 మద్రాసు — మంగుళూరు వెస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్‌లు
29/30 కొచ్చిన్—మంగుళూరు మలబార్ ఎక్స్‌ప్రెసులు
47/48 కొచ్చిన్—కాలికట్ ఎక్స్‌ప్రెస్‌లు
49/50 కొచ్చిన్—పోరనూరు లింక్ జనతాఎక్స్‌ప్రెస్‌లు(వారంలో 2 జతలు)

నెం: 131/132 మంగుళూరు —న్యూఢిల్లీ జయంతి జనతా ఎక్స్‌ప్రెస్‌లు (వారంలో రెండు జతలు)
41/42 మద్రాసు —కొచ్చిన్ కేరళ ఎక్స్‌ప్రెస్‌లు

నెం: 33 34 తిరుచిరాపల్లి—ఈరోడ్ ఎక్స్‌ప్రెస్‌లు మరల ప్రవేశపెట్టబడిన యీ ఎక్స్ తెలుపబడిన వేళలప్రకారము పగటి ఎక్స్‌ప్రెస్‌లుగా నడుపబడును

నెం: 33. ఎక్స్‌ప్రెస్—తిరుచిరాపల్లి పోక 15—15
ఈరోడ్ రాక 18—45

నెం: 34. ఎక్స్‌ప్రెస్—ఈరోడ్ పోక 07—50
తిరుచిరాపల్లి రాక 11—20

ఇందుకలన చేయవలసిన యితర మెయిల్ / ఎక్స్‌ప్రెసు రాకపోకల వేళలలో మార్పులు:—

1. నెం: 36— మెట్టుపాళయం —ఉదకమండలం ఎక్స్‌ప్రెస్ 09—00 గంటలకు మెట్టుపాలెం వదలి ఉదకమండలంనకు 13—20 గంటకు చేరుకొనును.
2. నెం: 35— ఉదకమండలం —మెట్టుపాలెం ఎక్స్‌ప్రెస్ 14—40 గంటలకు ఉదకమండలం వదలి మెట్టుపాలెంనకు 18—05 గంటలకు చేరుకొనును.
3. నెం: 32—ఈరోడ్ —తిరుచిరాపల్లి ఎక్స్‌ప్రెస్ 03—20 గంటలకు ఈరోడ్ వదలి తిరుచిరాపల్లికి 06—25 గంటలకు చేరుకొనును.
4. నెం: 165— కోయంబత్తూరు —రామేశ్వరం ఎక్స్‌ప్రెస్ / పాసింజరు కోయంబత్తూరు: 21—55 గంటలకు వదలుటకు బదులుగా యికమీద 22—15 గంటలకు వదలును.
5. నెం: 101—మద్రాసు —రామేశ్వరం ఎక్స్‌ప్రెస్ తిరుచిరాపల్లిని 06—25 గంటలకు వదలుటకు బదులుగా యికమీద 06—35 గంటలకు వదలును.
6. నెం: 49/50— ఎర్నాకులం —పోరనూరు లింక్ జనతా (వారంలో రెండు మార్లు) ఎక్స్‌ప్రెస్‌లు కొచ్చిన్‌కు మరియు కొచ్చిన్ నుండి నడుపబడును.
7. నెం: 131 132 మంగుళూరు— న్యూఢిల్లీ జయంతి జనతా (వారంలో రెండు మార్లు) ఎక్స్‌ప్రెస్‌లు కోయంబత్తూరు జంక్షన్ మీదుగా మళ్లింపబడును. ఈ రైళ్లు కోయంబత్తూరు ఆగవు మరియు పొడనూరుజంక్షన్ వేళలు మారవు.
8. భువుడు నెం: 13/27,29 మరియు 30/28/14 బండ్ల నెంట నడుపబడుచున్న బొంబాయి — మంగుళూరు స్పీడర్‌కోచ్, యికమీద బొంబాయి మరియు మంగుళూరు మధ్య నెం: 13/27 మరియు 30/14 నెంబరు నడుపబడును.

నెం: 27.28 ఎక్స్‌ప్రెస్. తిరూరు, బడగారా, మరియు పయ్యనూరు, స్టేషనులందు కూడా ఆగును.

మార్గమధ్యమున గల స్టేషనులకు రైళ్ల రాకపోకల విషయములున్నూ మరియు యితర వివరములున్నూ ఆయా స్టేషన్‌మాస్టర్లు ద్వారా తెలిసికొనగోరడమైనది.

మద్రాసు.
27—8—73.
pub 4/1/A/2/141

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు.

దినఫలం

2-7-1973 సోమవారం

శా వం 1895 ఆషాఢమాసం 11

మాతన వ్యవహారాలకు

జులై 2 సోమవారం తిథి మంచిది. రాత్రి గం. 7.56 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిదికాదు. 3 మంగళవారం ఉదయం గం. 7.11 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిదికాదు.

ప్రయాణాలకు

జులై 2 సోమవారం తిథి మంచిది. రాత్రి గం. 7.56 వరకు నక్షత్రం మంచిది. (రాత్రియోగం మంచిది) తరువాత మంచిదికాదు. (సౌమ్యయోగం మంచిది). 3 మంగళవారం ఉదయం గం. 7.11 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. సాయంత్రం గం. 6.15 వరకు నక్షత్రం మంచిదికాదు. (ఆనందయోగం మంచిది). తరువాత సామాన్యం (వర్జమాన యోగం మంచిది).

(వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను.)

మేషం: మీరు ఎంతగానో ఆశించిన వ్యవహారాల్లో ఫలితం సామాన్యంగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. పుణ్యకార్యాలు చేస్తారు. భరణి నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృషభం: వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. మిత్రులకు సహాయం చేస్తారు. విరోధ కాలక్షేపాల్లో పాల్గొంటారు. కృత్తికా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

మిథునం: మీకు ముందుగు లాభించగల పరిచయాలు ఏర్పడతాయి. కుటుంబవ్యవహారాలు బాగుంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. పునర్వసూ నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

కర్కాటకం: ఈరోజునుమీ కార్యక్రమాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. సాంఘిక వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. పుష్యమీ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

సింహం: కొన్ని వ్యవహారాల్లో మీరు చెప్పకుండా తగ్గడమే మంచిదికాగలదు. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. ఆరోగ్యం బాగా ఉండదు. పుబ్బా నక్షత్

నందిగామ వద్ద జరిగిన లారీ చిన్నకారు ఘటన

సరీన్ ప్రకటన: అధ్యాపకుల విమర్శ

విజయవాడ, జులై 1 : ఆంధ్రప్రాంతం అనుబంధ కళాశాలల అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. జె. మాణిక్యరావు నిన్న ఈ క్రింది పత్రికా ప్రకటన చేశారు.

"అధ్యాపకుల కోర్కెలన్నింటినీ ప్రభుత్వం ఆమోదించినప్పటికీ అధ్యాపకులు సమ్మెన్ కొనసాగిస్తున్నారనే అపోహ శ్రీ సరీన్ పత్రికా ప్రకటన వల్ల ప్రజలలో కలుగుతోంది. మా కోర్కెలను ప్రభుత్వం ఆమోదించిన మరుక్షణంలో ఆందోళనను విరమించడానికి మేము సిద్ధంగా వున్నామనే సంగతిని మరోసారి స్పష్టం చేస్తున్నాము.

ప్రభుత్వం మా కోర్కెలను ఆమోదించే దోరణిలో వున్నట్లు కన్పించినప్పటికి నిజానికి కళాశాల అధ్యాపకులకు కలత కల్గిస్తున్న మరుటిక సమస్యల విషయంలో చాలా మొండి వైఖరిని అవలంబిస్తోంది. ప్రభుత్వంసహాయం రానటువంటి కళాశాలలకు సంబంధించినిర్మిత వ్యవధి పూర్తి అయినప్పటికీ ఆ కళాశాలలను సహాయక్రాంట్లు పరిధిలో చేర్చే విషయంలో తన వాగ్దానాన్ని ప్రభుత్వం ఇంతవరకు అమలు జరపలేదు. ఈ కళాశాలలకు ఉదారమయిన ఆర్థిక సహాయంఇవ్వగలమని మాత్రమే ప్రభుత్వం వాగ్దానం చేసింది. కాగా ఈ కళాశాలలకు నూటికి నూరు పాళ్ళు గ్రాంటు ఇవ్వాలని మా సంఘం కోరుతోంది. ప్రభుత్వం ఇంతవరకు అచ్చితమయిన వాగ్దానం చేయలేదు. సహాయంలో ఏ మాత్రం కోత విధించినా ఈ కళాశాలల సిబ్బంది వేతనాలుతక్కువగా చెల్లించబడడానికే దారి తీస్తుంది. ఇంటి అద్దె భత్యం పథకం మొదలయిన వాటి ప్రయోజనాలను ప్రయివేట్ కళాశాలల అధ్యాపకులకు అభించజేయడంలో అనుసరిస్తున్న విచక్షణ విధానాన్ని అంతమొందించ వలసిందిగా శ్రీ సరీన్‌కు విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ ప్రయోజనాలను ఉన్నత పాఠశాల, ప్రాథమికపాఠశాల ఉపాధ్యాయులు ప్రభుత్వ కళాశాలల అధ్యాపకులు మొదలయిన వారు పొందుతున్నారు. ఆంధ్ర అనుబంధ కళాశాల అధ్యాపకులు తమకుకూడా ఈ ప్రయోజనం కల్గించాలని చేసిన న్యాయమయిన, సహేతుకమయిన కోర్కెను శ్రీ సరీన్ గట్టిగా తిరస్కరించారు.

మూడేళ్ళు కళాశాల అధ్యాపకులు శ్రీ సరీన్ ఇచ్చిన హామీ పై సమ్మె విరమించారు. అయితే వారికిభావపడిన ఆరు నెలల బకాయిల విషయంలో శ్రీ సరీన్ మవునంగా వుండడం ఆందోళన కల్గిస్తోంది. ఈ బకాయిలను ,ఇతర కళాశాలలకు ఇవ్వవలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని మేము కోరుతున్నాము. టీచింగ్ గ్రాంట్లును, యు. జి. సి. బకాయిలను వెంటనే విడుదల చేయాలని మేము కోరుతున్నాము. పై సమస్యలు పరిష్కారమయితే అపరిష్కృత సమస్యల విషయంలో సంప్రతింపులద్వారా పరిష్కారం కుదుర్చుకోడానికి మేముసిద్ధంగా వున్నాము."

'దే...డు చెప్పిన మనుషులు' లో ఎన్. వి. రంగారావు, ఎన్. టి. రామారావు.

అనిల్ ఆర్ట్స్!

ప్రముఖ దర్శకుడు తాతినేని ప్రకాశరావు తన మనవడు అనిల్ పేరిట స్థాపించిన సంస్థ లుబి. ఈ చిత్రం షూటింగు ప్రారంభమైంది. హీరో కృష్ణపై మొదటి షాటును చిత్రీకరించారు. ఈ చిత్రానికి భగవతీపాటి రచయిత. కథ, సినిమా అనుకరణ కర్తృకత్వాలను తాతినేని ప్రకాశరావు నిర్వహిస్తున్నారు. కృష్ణ, విజయనిర్మల, ఎస్వి రంగారావు ముఖ్యపాత్రధారులు. మంచి ముహూర్తం అవడం చేత, జూన్ 25న కొంత షూటింగును జరిపారు. ఆగస్టు 5 నుండి రెగులర్ షూటింగు ప్రారంభమవుతుంది. శ్రీ ఎల్. వి. ప్రసాద్ స్విచ్‌ఆన్ చెయ్య, విజయనిర్మల క్లాప్ కొట్టింది.

కొత్త కాపురం!

ప్రసన్న లక్ష్మి పిక్చర్స్‌వారి సాంఘిక చిత్రానికి "క్రొత్త కాపురం" అని పేరు పెట్టారు. కథను కళ్యాణసుందర జగన్నాథ్ వ్రాశారు. మాటలను బొల్లిముంత రాస్తున్నారు. సినిమా అనుకరణను పి. సి. రెడ్డి చేస్తున్నారు. దర్శకత్వం కూడా ఆయనే. జి. వెంకటరత్నం నిర్మించే యీ చిత్రంలో కృష్ణ, చంద్రకళ, కృష్ణంరాజు, లీలారాణి, లాబాబు, రమాప్రభ, సూర్యకాంతం, మరియు ఎస్వి రంగారావు ముఖ్యపాత్రధారులు. ఈ చిత్రానికి జె. వి. మహదేవన్ సంగీతాన్ని, చలం కళను, మహేశ్వరరావు కూర్పును చేస్తున్నారు.

"తాత మనవడు" శత దినోత్సవం

నిర్మాత కె. రాఘవ అంతస్తును పెంచిన "తాతా—మనవడు" చిత్రం అంధ్రదేశంలో నూరు రోజులు ప్రదర్శింపబడింది. హైదరాబాదు ఫంక్షన్‌కి 'నటసామ్రాట్' నాగేశ్వరరావు, విజయవాడ సభకి కృష్ణ, జమున, తిరుపతి వేదికకి పి. పుల్లయ్య, జిల్లా కలెక్టరు వస్త్రయపుణ్ సాల్గొనడానికి అంగీకరించారు.

ఈ చిత్రం విజయం అంతా కథకుడు, సంభాషణకర్త, దర్శకుడు అయిన దాసరి నారాయణరావుకే వర్తిస్తుంది. తారకరామారావుకి ఒక అసాధారణ విజయం.

—శ్రీనివాస్

సినిమా

తెలుగులో ఉత్తమ దర్శకునిగా శ్రీ బాపూకు బహుమతి

దక్షిణ భారత చలన చిత్ర సంఘం అవార్డ్ కమిటి 1972 వ సంవత్సరంలో తెలుగులో ఉత్తమ దర్శకునిగా శ్రీ బాపును నిర్ణయించింది. సంపూర్ణ రామాయణం చిత్రానికి ఆయనకు ఈ బహుమతి లభించింది.

తమిళంలో వెళ్ళివిశా దర్శకుడు శ్రీ కె. బాలచందర్‌కు, కన్నడంలో 'నాగరహావు' దర్శకుడు శ్రీ ఎస్. ఆర్. పుట్టన్న కనగాల్‌కు, మళయాళంలో చెంబరతి చిత్ర దర్శకుడు శ్రీ పి. ఎన్. మీనన్‌లకు కూడా ఆ యా భాషల్లో ఉత్తమ దర్శకుల బహుమతులు లభించాయి.

ఈ నలుగురు దర్శకులలోనూ ఉత్తమ దర్శకునిగా శ్రీ పుట్టన్నను పై కమిటి ఎన్నిక చేసింది. రష్యా చలన చిత్ర నిర్మాతల సంఘం ఆహ్వానంపై రష్యాలో పర్యటనకు కూడా ఆయనే ఎన్నికైనారు. శ్రీ పుట్టన్న జులై 18 కి మాస్కో వెళ్ళి, అక్కడ అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో పాల్గొంటారు.

పెంచి ప్రభుత్వం అతిథిగా ఫ్రాన్సులో పర్యటించడానికిగాను శ్రీ పి. ఎన్. మీనన్ ఎన్నికైనారు. ఆయన 1973 అక్టోబరునెలలో పారంలో ఫ్రాన్సు వెడతారు.

బీహార్ నాయకత్వం : ప్రధాని నిర్ణయం తిరిగి వాయిదా

న్యూఢిల్లీ, జులై 1: బీహార్ కాంగ్రెసు శాసనసభా పార్టీ నాయకునిగా తాము ఎంపిక చేసిన వ్యక్తి పేరును ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నిన్న ప్రకటించగలరని అందరు ఆశించారు గాని ఆవిడ నిన్న కూడ తమ నిర్ణయాన్ని ప్రకటించలేదు.

నిన్న రాత్రి 9 గంటలు దాటిన తరువాత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ శంకర్‌దయాల్ శర్మ యీ వార్తకై వేచివున్న పత్రికా విలేఖరులకు ఒక వర్తమానం సంపుతూ యీ రాత్రి ప్రధాని ఎటువంటి ప్రకటన చేయబోరని తెలియజేశారు.

ప్రధాని నేడయినా తమ నిర్ణయం ప్రకటించగలరో లేదో కూడ శ్రీ శర్మ సూచనగానైనా తెలియజేయలేదు. నేడు శ్రీ శర్మ మూడు వారాల పాటు విదేశాలలో పర్యటించటానికై బయలుదేరి వెడుతున్నారు.

నిన్న జరిగిన ఎర్రల సరళిని చూస్తే నిన్న రాత్రి ఒక ప్రకటన వెలువడగలదని అనుకున్నారు.

రాత్రి 9 గంటలకు, తమను కలుసుకొనవలసిందిగా శ్రీ శర్మ విలేఖరులతో చెప్పారు కూడ.

రెండవ రోజున గూడ ప్రధాని తమ నిర్ణయాన్ని వాయిదా వేయడాన్ని బట్టి చూస్తే బీహారు శాసనసభా కాంగ్రెసు పార్టీ నాయకుడుగా శ్రీ గఫూర్ ఎన్నికకు చిక్కులు ఏర్పడినట్లు అనుకుంటున్నారు. బీహార్‌లోని ఉభయ ప్రత్యర్థి వర్గాల వారు కూడ శ్రీ గఫూర్ నాయకత్వానికి అంగీకరించారు.

ఇటీవల బీహార్ శాసనసభాపార్టీ సమావేశానికి పరిశీలకుడుగా వెళ్ళిన పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, అధిష్ఠాన వర్గం సభ్యుడు అయిన శ్రీ సిద్ధార్థశంకర్‌రే ను ప్రధాని ఢిల్లీకి పిలిపిస్తున్నారు. శ్రీ రే నేడు రైలులో ఢిల్లీకి వస్తున్నారు.

నిన్న వివిధ వర్గాలతో తిరిగి చర్చలు ప్రారంభించే ముందు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ శర్మ ప్రధానిని కలుసుకుని మొన్న తమ చర్చల సరళిని గురించి వివరించారు.

బీహార్ కాంగ్రెసుకు చెందిన ప్రముఖ నాయకులు పలువురు నిన్న శ్రీ శర్మను కలుసుకున్నారు. రైల్వే మంత్రి శ్రీ మిశ్రా, శ్రీ రామ్‌లఖన్‌యాదవ్‌లు కూడా నిన్న శ్రీ శర్మను కలుసుకున్నారు.

హైదరాబాద్‌కు బయలు దేరే ముందు దేశీయాంగమంత్రి శ్రీ దీక్షిత్ కూడా ప్రధానితో గంట సేపు చర్చలు జరిపారు.

ప్రధాని సలహా మేరకు కాంగ్రెసు అధ్యక్షుడు నిన్న బీహార్ నాయకత్వ సమస్య గురించి కాంగ్రెసు కార్యవర్గం సభ్యులతోను, పార్లమెంటరీ బోర్డు సభ్యులతోను చర్చలు జరిపారు.

కృష్ణా జిల్లాలో హాస్టళ్లు

విజయవాడ, జులై 1: కృష్ణా జిల్లాలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గిరిజన సంక్షేమ హాస్టళ్లు 1973 జులై ఒకటవ తేదీన తెరవబడతాయని జిల్లా సాంఘికసంక్షేమ అధికారి శ్రీ పి. వెంకటేశ్వరరావు తెలియజేస్తున్నారు. ప్రస్తుతం వున్న 15 హాస్టళ్ళకు తోడు జిల్లాలో 93 కొత్త హాస్టళ్లు తెరువబడుతున్నాయని ఆయన చెప్పారు.

విజయవాడలో

కొండచరియ కూలి ఇద్దరి దుర్మరణం

విజయవాడ, జులై 1: విజయవాడ మాచవరం వద్ద నిన్న సాయంకాలం కొండ చరియ విరిగి పడిన ఘటనలో ఇద్దరువ్యక్తులు దుర్మరణం పాలయినారు.

మాచవరం క్వారీ కొండపద్ద ఈ సాయంకాలం అయిదు గంటలకు ఈ దుర్ఘటన జరిగింది. కొండ దిగువన వున్న రెండు ఇండ్లు బండరాళ్ల క్రింద కప్పడి పోయాయి. ఈ ప్రాంతాన్ని నివాస ప్రాంతంగా ప్రకటించడం వల్ల ఇక్కడ క్వారీ త్రవ్వకం ఇదివరకే నిషేధించబడింది.

పోలీసులు ఈ సంఘటన గురించిదర్యాప్తు చేస్తున్నారు.

మరణించినవారు ఇద్దరూ పిల్లలని వారి వయస్సు వరుసగా 5, 7 సంవత్సరాలని తెలియవచ్చింది. ఈ ప్రమాదంలో మరో 8 మంది గాయపడ్డారు. అందులో ఒకరిస్థితి విషమంగా వున్నది. గాయపడిన వారిలో నల్గురిని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. పట్టణ డి. ఎస్.పి. శ్రీ మురళీధర్ తదితర అధికారులు ప్రమాదప్రాంతానికి వెళ్ళి సహాయ చర్యలను తీసుకున్నారు.

లోకో రన్నింగ్ సిబ్బంది 'ప్రత్యక్ష చర్య'

న్యూఢిల్లీ, జులై 1 : నేటి ఉదయం నుంచి ప్రత్యక్ష చర్యకు దిగుతామని అఖిల భారత లోకోరన్నింగ్ సిబ్బంది నేడు హెచ్చరించారు.

లోకోరన్నింగ్ సిబ్బంది సంఘం నిర్వాహక కార్యదర్శి శ్రీ డి. ఎస్. ఆచార్య నిన్న నొక ప్రకటన చేస్తూ కేంద్ర కార్యవర్గం మద్రాసు సమావేశంలో తీసుకున్న నిర్ణయానుసారం ప్రత్యక్ష చర్యకు నిర్ణయించడం జరిగిందన్నారు.

రైల్వే పాలనా వ్యవస్థ అనుసరిస్తున్న కఠిన వైఖరి దృష్ట్యా తమకు వేరు గత్యంతరం లేకపోయిందని ఆయన అన్నారు.

—:o:—

ప్రధానికి అస్వస్థత

న్యూఢిల్లీ, జులై 1 : ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న స్వల్పంగా అస్వస్థతకు లోనయ్యారు. ఆ కారణంచేత నిన్న కేంద్ర మంత్రివర్గ సమావేశానికిఆమె హాజరు కాలేదు. వ్యవసాయ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ మంత్రివర్గ సమావేశానికి అధ్యక్షత వహించారు.

జులై 2 నుంచి స్టేట్ బ్యాంకి సిబ్బంది సమ్మె

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 1 : బ్యాంకు మేనేజిమెంట్ అనుసరిస్తున్న వగ సాధింపే వైఖరికి నిరసనగా ఆంధ్రప్రదేశ్‌లోని స్టేట్‌బ్యాంకి సిబ్బంది సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పి. లక్ష్మీనరసయ్య నిన్న ఇక్కడ ఈ విషయాన్ని ప్రకటిస్తూ జూన్ 22 న విజయవాడబ్యాంకి పని వేళలో సంఘ సభ్యుడిని కొట్టినవారిపై చర్యను కోరుతూ ఇక్కడ మూకుమ్మడి రాయబారం వెళ్ళినందుకు సంఘం కార్యనిర్వాహకులలో నల్గురిని మేనేజిమెంట్‌వారు సస్పెండ్ చేశారని తెలిపారు.

కార్డుధర పెంపు

న్యూఢిల్లీ, జులై 1 : ప్రీమియర్ (ప్రెసిడెంట్ (ఫీయట్), స్టాండర్డ్, హెరాల్డ్ గేజెట్ కార్డు ధరలను వరుసగా 223 రూపాయలు, 127 రూపాయలు పెంచుతూ ప్రభుత్వం నిన్ననొక ప్రకటన చేసింది. ఈ పెంపుదల 1973 జులై 1 నుంచి అమలులోనికి వస్తుంది. అంబాసడర్ కారు ధరలో మార్పు లేదు. ఈ ప్రకటన ప్రకారం ఫియట్ ఎక్స్– ఫ్యాక్టరీ ధర రు. 16679, స్టాండర్డ్ ఎక్స్ ఫ్యాక్టరీ ధర రు. 16666 గా వుంటుంది.

రాజకీయ శాస్త్రజ్ఞుల కర్తవ్యం

శ్రీ ఎం. ఆర్. పాయ్ సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 1 : రాజకీయ శాస్త్రజ్ఞులు, రాజకీయవేత్తలు, ప్రభుత్వోద్యోగులు పరస్పరం సహకరించుకోవాలనీ, మన్మడినా సమైక్యతతో సాంఘికాభివృద్ధికి కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. ఆర్. పాయ్ నేడిచ్చిన విజ్ఞప్తి చేశారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం రాజకీయ విభాగం ఆధ్వర్యాన విశ్వవిద్యాలయాల విరాళాల సంఘం నిర్వహించిన రాజకీయ వేదిక శిబిరం నేడిక్కడ సమావేశంలో శ్రీ పాయ్ ప్రసంగిస్తూ ప్రభుత్వ విధానాలు నిర్మించేటప్పుడు రాజకీయవేత్తలకు పరిపాలనా సంబంధమైన అంతరంలో ఉద్యోగులు, రాజకీయ శాస్త్రజ్ఞులు సహాయ పడవలసి ఉంటుందన్నారు.

ఈ శిబిరం అధ్యక్షుడు ప్రొఫెసర్ కె. శేషాద్రి (ఢిల్లీ, నెహ్రూ యూనివర్సిటీ) అతిథులకు స్వాగతం చెప్పారు. శిబిరం డైరెక్టర్ ప్రొఫెసర్ జి. రాదిరెడ్డి నాలుగు వారాల శిబిరంలో అధ్యయనం జరిగిన అంశాలను వివరించారు.

వివిధభారతి ప్రసారాలలో కొత్త కార్యక్రమాలు

న్యూఢిల్లీ, జులై 1: ఆదివారాలు వివిధభారతి కార్యక్రమాలలో ఆదివారం నుంచి కొన్ని కొత్త కార్యక్రమాలు ప్రసారం చేయబడతాయి. కార్యక్రమాలలో వైవిధ్యం, వినోదం తెచ్చేలా ప్రయత్నాలు.

ప్రతిరోజు "సంగీత పరిషత్" అనే శీర్షిక ఉదయం గం. 7.30 నుంచి గం. 7.45 వరకు ప్రసారం. సాంఘిక ప్రయోజన, ఆకర్షణతత్వాల రీతిలో శాస్త్రీయ సంగీతం, సినిమా సంగీతం ప్రసారం చేయబడుతుంది.

సోమవారంనాడు నలుగురు చిత్రరంగంలోని ప్రముఖ వ్యక్తుల ప్రసంగాలు ప్రతిరోజూ రాత్రి గం. 8.15 నుంచి గం. 8.30 వరకు ప్రసారం చేస్తారు.

శనివారాలలో "ఆరంగ్" అనే శీర్షిక క్రింద హాస్య ప్రసంగాలు, ఇంటర్వ్యూలు, కవితా గోష్ఠులు ప్రసారం చేయబడతాయి.

ఇతర కేంద్రాలనుంచి పుండే కార్యక్రమాలు మాత్రమే కాకుండా వివిధ భారతి భవిష్యత్ సమాజ విరోధ జరిత కార్యక్రమాలని అనేకం స్వయంగా ఉత్పత్తి చేసి ప్రసారం చేయటం ప్రారంభిస్తుంది.

సినిమా రంగానికి ప్రధాన స్థానం కూడ సాగించబడుతున్నది. శాస్త్రీయ, జానపద సంగీత కార్యక్రమాల అంశాలు ఎక్కువ చేయబడతాయి.

పాలా కార్యక్రమాలు వివిధభారతి వాణిజ్య కేంద్రాలనుంచి వాణిజ్యేతర కేంద్రాలనుంచి కూడా ప్రసారం చేయటం జరుగుతుంది.

వౌకదుకాణాల ద్వారా బియ్యం సప్లయికి విజ్ఞప్తి

తణుకు, జులై 1: బియ్యం, నూలు, సిమెంటు ప్రజలకు వౌక దుకాణాలద్వారా అందజేయాలని జిల్లా మితవాద కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ వంకా సత్యనారాయణ ప్రభృతులు గవర్నర్ సలహాదారు శ్రీ సరీన్‌కు సమర్పించిన వినతి పత్రంలో కోరారు.

ఎరువులు, సిమెంటు, నూలు ప్రజలకు సరఫరా చేయాలని శాసనసభ్యుడు శ్రీగన్నమాని నారాయణమూర్తి కోరారు.

స్వాతంత్ర్య సమర యోధులకు పెన్షన్ త్వరగా యిప్పించాలని శ్రీ కోసూరి సుబ్బరాజు, శ్రీ కె. పి. ఎస్. రాజు లు కోరారు.

(స్వ.వి)

మహిళాలోక పాదయాత్ర బృందం తూర్పు గోదావరిజిల్లాలో పర్యటన

పెద్దాపురం, జులై 1 : తూర్పు గోదావరిజిల్లాలో జూన్ 21 వ తేదీనుంచి పర్యటన ప్రారంభించిన 'అఖిలభారత మహిళా లోక అపూర్వ పాదయాత్ర బృందం సభ్యులు, సర్వోదయనాయకులు ఆచార్య వినోబా శిష్యురాండ్రు కుమారి నిర్మలాదేవి, కుమారి దేవి బహిన్ రిజ్వాని, కుమారి లక్ష్మి బహిన్‌పుతన్ మొన్న రంగంపేట సందర్శించగా, సమితి అధ్యక్షులు శ్రీ పుండువిల్లి వీరవేంకట లక్ష్మీప్రతిరావు, బి. డి. ఒ. శ్రీమతి పి. శిరీష కుమారి, సర్పంచ్ శ్రీ అడుసుమిల్లి వెంకటదుర్గా ప్రసాదరావు, గ్రామ ముఖ్యులు శ్రీ సేపకాయల లక్ష్మీనారాయణరావు స్వాగతం చెప్పారు.

తర్వాత రంగంపేట పంచాయతీ సమితి ప్రెసిడెంటు శ్రీ వీరవేంకట లక్ష్మీప్రతిరావు అధ్యక్షతన జరిగిన సభలో కుమారి నిర్మలాదేవి ప్రసంగిస్తూ పీడిత వర్గాలను ఆదుకొనేందుకు ఆయా గ్రామాలలోని ప్రజలు గ్రామ వనరును, గ్రామ బ్యాంకును, భూదానాన్ని, భూదాన రక్షణను ఏర్పాటు చేసుకోవాలని ఉద్బోధించారు.

అంతరంగిక క్రమశిక్షణలో మనం దేశ ప్రజలకు సేవచేయాలే కాని, అట్టహాసాలు ఆర్భాటాలు ప్రజాసేవ లక్షణాలు కావని ఆమె చెప్పారు.

కుమారిదేవి బహిన్ రిజ్వాని ఉపన్యసిస్తూ, భక్తి శక్తి మానవసేవ వల్ల వృద్ధి చెందుతుందని చెప్పారు. స్త్రీలు తమ బిడ్డలను సుశిక్షణతో పెంచి, లోక కల్యాణానికి వారి శక్తి— యుక్తులను ఉపయోగించ చేయాలని ఆమె కోరారు.

కుమారి లక్ష్మీ బహిన్ పుతన్ మాట్లాడుతూ, నలుగురిలో కలుపుకోలుతనంగా వుంటూ కంటి మెసటి జీవించే సామ్యయోగ ధర్మాన్ని తల్లులు పిల్లలలో పెంపొందింపచేయాలని అన్నారు. తల్లి సక్రమ శిక్షణలో ప్రతిబిడ్డ ఒక వినోబాంటంటి మహర్షి కావాలని ఆకాంక్షించారు.

ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి అధ్యక్షులు శ్రీ ఆర్. కె. రావు ప్రసంగిస్తూ, ప్రతి ఒక్కరు సర్వోదయ సిద్ధాంతాలను అనుసరించాలని, సర్వోదయ పాత్రను ఇంటింటనింపి, దరిద్రుల ఆకలి బాధలను నివారించాలని కోరారు.

జిల్లా సర్వోదయ మండలి కార్యదర్శి శ్రీ ముంజులూరి రామారావు జులై 28 వ తేదీవరకు ఈ జిల్లాలో జరిగే ఈ అపూర్వ మహిళాలోక పాదయాత్రను జయప్రదం చేయవలసినదని ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు.

రాజానగరంలో

అంతకు ముందు ఈ బృందం రాజానగరం సందర్శించినప్పుడు అక్కడ వారికి జిల్లా సర్వోదయ మండలి అధ్యక్షులు శ్రీ ఏచూరి సూర్యనారాయణమూర్తి, కార్యదర్శి శ్రీ కమ్మూరి సదసింహమూర్తి, మాజీ మంత్రి డాక్టరు ఏ. బి. నాగేశ్వరరావు, టి. డి. ఒ. శ్రీ మహమ్మద్ జియావుల్లా, రాజానగరం గ్రామ స్వరాజ్య కేంద్రం మేనేజరు శ్రీ వజ్రాల సత్యనారాయణ రాజు స్వాగతం ఇచ్చారు.

కేరళకు ఆంధ్రనుంచి బియ్యం: పంత్ ప్రభృతులతో శ్రీ అచ్యుతమీనన్ చర్చలు

హైదరాబాద్, జులై 1 : ఆంధ్రప్రదేశ్ నుంచి కేరళకు బియ్యాన్ని సంపాదించే విషయం గురించి కేరళ ముఖ్యమంత్రి శ్రీ సి. అచ్యుతమీనన్ నిన్నయిక్కడకేంద్ర హోంశాఖ సహాయమంత్రి శ్రీ కె. సి. పంత్‌తోను ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సలహాదార్లు ఇద్దరిలోను సంప్రదింపులు జరిపారు.

కేరళ ఆహారమంత్రి కేరళ అధికారులు జూన్ 19 న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో జరిపిన చర్చలకు కొనసాగింపుగా ఈ సమాలోచనలు జరిగాయి.

కేరళ ఇప్పుడు కేంద్రం నిల్వలనుంచి నెలకు 40 వేలనుంచి 45 వేల టన్నుల బియ్యాన్ని పొందుతోంది. అయితే ఆ రాష్ట్రానికి నెలకు 70 వేల టన్నుల బియ్యం అవసరం. ఈ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ సహాయాన్ని కేరళ ప్రభుత్వం కోరింది.

శ్రీ అచ్యుతమీనన్ విలేఖరులతో మాట్లాడుతూ కీలయినంత మేరకు సహాయపడగల మని ఆంధ్రప్రదేశ్ వాగ్దానం చేసినదన్నారు. ఈవాగ్దానంఅస్పష్టంగావున్నదనిఆయనసలన్నారు

ఈ వెలలో కేంద్రం నిల్వ కోసం 20 వేల టన్నుల బియ్యాన్ని సేకరిస్తున్నట్లు, రాబోయే 15 వేల టన్నులు తేరళకు ఇవ్వవలసిందిగా ఆదేశించినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమకు తెలియజేసిందని ఆయన చెప్పారు. అక్టోబరులో సేకరిస్తున్న లక్ష్యం(3.5 లక్షల టన్నుల) నెరవేరిన తర్వాతే బయట రాష్ట్రాలకు బియ్యాన్ని ఎగుమతి చేసేందుకు నిబంధనలకు ఆమోదించడం గురించి పరిశీలించగలమని కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పష్టం చేసినదని ఆయన వివరించారు. చర్చలను కొనసాగించడానికి తమ ఆయన పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయడానికి తాము సంసిద్ధతను తెలిపామని రోజుకు మూడు లక్షల యూనిట్ల విద్యుత్‌ను ఆంధ్ర కోరిందని, దాని ప్రస్తుతానికి రోజుకు లక్ష యూనిట్లు మాత్రమే ఇవ్వగలమని అధికారులను పంపగలమని ఆయన అన్నారు.

దట్టమైన మేఘాలున్నందున పలు చోట్ల సూర్యగ్రహణం కన్పడనిస్థితి

మద్రాసు, జులై 1 : సూర్యగ్రహణం సమయంలో నిన్న సాయంత్రం సూర్యుడిని మేఘాలు కప్పివేయటంతో గ్రహణం చూడాలని ఆశపడిన వేలాది ప్రజలు నిరాశచెందారు. గ్రహణం నిన్న సాయంత్రం 6—13 గంటలకు ప్రారంభమై 26 నిముషాలు సాగింది. సూర్యగ్రహణం సమయంలో వాతావరణ పరిశోధన శాఖవారు ఎటువంటి పరిశీలనలు జరపలేదు.

మధురైలో పందలాది పౌరులు నిన్న సాయంత్రం మనిషూసిన అద్దాలగుండా సూర్యగ్రహణం చూశారు.

సాయంత్రం సూర్యుడు మేఘాలమాటున మరుగుకుండా వుండిపోయిన కారణంగా చెన్నపట్టణంలో పౌరులు సూర్యగ్రహణాన్ని చూడలేక పోయారు. కొన్ని ప్రాంతాలవారికి 5 నిముషాల పేపు మటుకు సూర్యగ్రహణం కనిపించింది.

త్రివేంద్రంలో ఆకాశం మేఘావృతమై వున్నందున నిన్న సూర్యగ్రహణం కనిపించలేదు. పందలాది పౌరులు నిన్న సూర్యగ్రహణం చూడటానికి షణ్ముగం బీచికి వెళ్ళారు కాని, నిరాశతో తిరిగి వచ్చారు.

గోవాలోనూ గూడ ఆకాశం మేఘావృతమై వుండటంతో సూర్యగ్రహణం కనిపించలేదు.



శాలోఫెన్
బాధానివారిణి మాత్రలు
అమృతాంజన్ లిమిటెడ్ వారి తయారీ
శాలోఫెన్
తలనొప్పి, ఫ్లూ, వంటినొప్పి, ఒళ్ళు నొప్పులకు అతి నిశ్చయంగా, శీఘ్రంగా ఉపశమనం కలిగిస్తుంది.
ఇది నిరపాయకరమైనది. శాలోఫెన్ డాక్టర్ల సిఫారసుచేసే వటుపైన ప్రక్రియ కలిగియుండి.
FDS/43/1969 TS

మైకో జత
మీ ఇంజనుకు
ఉత్తమమైనది



MICO

LICENCE BOSCH

అనుమతిపొందిన వ్యాపారి
శ్రీ అరుణా ఆటోమోబైల్స్
రాంబాబు స్ట్రీట్, పోస్టుబాక్స్ నంబర్-12, కాకినాడ.
బ్రాంచిఆఫీస్ బాక్స్ నంబర్ 396, బందర్ రోడ్, విజయవాడ
తాళా గార్డర్స్, విశాఖపట్టణము.
MICO/DT/7559

నాకు ఎంతో ఇష్టం - యివ్వనం ఉట్టి పడే శ్రీమంతుల జవ్వని ....మజా నిచ్చే గోల్డ్ స్పాట్

ఉబ్బసము మరియు మూర్ఛపంటి వ్యాధులు కూడా ఇప్పుడు బాగు చేయబడుచున్నవి !

ప్రఖ్యాతి చెందిన భారతదేశయోగి బాబా బహాదూర్ షా తాను స్వయముగా కనుగొన్న "సిక్రిత్ కుర్ల్ పద్ధతి" (ACUPUNCTURE) ద్వారా అనేక వ్యాధిగ్రస్తులకు ప్రాణదానం చేసి యున్నారు. వ్యాధిగ్రస్తులకి యిట్టి బాధ నాని తెక్క నష్టంగాని లేక అలసి చెలి గ్రహము పొందబడును. ఈ మార్గాలు విధానము ఎటువ్యాధి సంక్రాంతము లోగింపబడును. వెలాది వ్యాధిగ్రస్తులు ఇండియా నలు మూలల నుండి మా గ్రామమే గాక ప్రపంచములోని అనేక భాగములనుండి కూడా విత్తమైన యీ చికిత్సా విధానము ద్వారా తమ వ్యాధులను పోగొట్టుకొని, సుఖపడుచున్నారు.

ఇండియా లోపలు సర్వటించుచూ, బాబా బహాదూర్ షా హైదరాబాద్‌కు సమీపము మద్రాస్‌కు ప్రధమ దఫా విచ్చేయు చున్నారు. వీరు ఒక్కొక్క పట్టణములో ఒక్క దినము మాత్రమే (అంటే 6 గంటల మాత్రము) ప్రజల కోరిక ప్రకారము వుండెదరు. కాబట్టి నిరాశ చెందిన వ్యాధిగ్రస్తులు స్త్రీ పురుషులందరు యీ క్రింది అడ్రసు వద్ద బాబాతో సంప్రదింపగోరదమైనది.

హైదరాబాదు: తేది 4—7—73 ఉ. 6 నుండి మ. 12 గం. వరకు— శాంతి లాడ్జి, చాదర్‌ఘాట్. ఫోన్ : 56101,

మద్రాసు : తేది: 5—7—73.మ. 12 నుండి సా. 5 గం. వరకు—హోటల్ శ్రీలేఖ, మవుంట్ రోడ్, దేవీ థియేటర్ దెనుక. ఫోన్ : 810081.

చెవి పోడుగుటకు ఛార్జీలు లేవు. మందు ఛార్జీలు మాత్రం చేయబడును.

బాబా బహాదూర్ షా, R. M. P. (రిజిస్టర్డ్) బొంబాయి H.O.

బాబాసాహెబ్ ప్రతి ఆదివారంనాడు సారంగ్ హవుస్,నెహ్రూరోడ్, శాంతాక్రుజ్(తూర్పు) బొంబాయి—55. ఫోన్: 533300 నందు గల తమ బొంబాయిఆఫీసునందు అభింపగలరు.

గమనిక : ఈ వ్యాధిని నయం చేసేందుకు శాయశక్తుల ప్రయత్నం చేయబడును. ఫలితము మాత్రము భగవంతునిపై ఆధారపడియున్నది. అద్భుతము చేస్తానని చెప్పము. నభిలీ స్పెషలిస్టులున్నారు జాగ్రత్త. బాబా సాహెబ్ పేరు విూద కొందరు నభిలీవ్యక్తులు ప్రజలను మోసగిస్తున్నారు. ప్రతి పాత రోగిగాని క్రొత్త రోగిగాని సలహా సంప్రదింపులకు వరుస నెంబరు టీటి పొందవలెను. వ్యాధిగ్రస్తులు ఆ టీటి నెంబరు ప్రకారము చూడబడెదరు. తమ వరుస కొరకు వ్యాధిగ్రస్తులు ఉ: 6 నుండి 8గం. వరకు యీ నెంబరు టీట్లు పొందవచ్చును. నెంబర్లు యివ్వబడిన వ్యాధిగ్రస్తులు మాత్రమే చూడబడెదరు.

సగం ప్రపంచంపై చంద్రుని నీడ

సూర్యగ్రహణం విశేషాలు

మాస్కోమాట్, జులై 1: సూర్యగ్రహణం సందర్భంగా నిన్న చంద్రుని నీడ దాదాపుగా సగం ప్రపంచాన్ని చుట్టి వచ్చిందని శాస్త్రవేత్తలు తెలిపారు. చరిత్రలో యింతవరకు తెలిసిన సుదీర్ఘమైన సూర్యగ్రహణాలలో యిది రెండవది.

వాయువ్య ఆఫ్రికాలోని ఈ మధ్యంలో ముస్లిం మతావలంబులు మక్కాలో పుణ్యాలు పుణ్యవారిని ప్రార్థనల నిమిత్తం పిలిచారు. ఉష్ణోగ్రత సాధారణంగా పుంజే 37.8 సెంటిగ్రేడ్ డిగ్రీలకు బాగా తక్కువకు తగ్గిపోయింది.

చంద్రుడు సూర్యునికి అడ్డుగా కదిలి నప్పుడు త్వరత్వరగా అంధకారం ఆవరించింది. గ్రహణం ప్రారంభమైనప్పుడు వేగంగా నాలుగు నీటి తమ పరిశీలనకు అంతరాయం కలిగించేట్లు కనిపించిన మేఘాలను చెల్లా చెదరు చేసినవని చింగెట్టాలోని శాస్త్రవేత్తలు ఉత్సాహంతో చెప్పారు.

మున్సిపల్ కమిషనర్ వాకౌట్

తిరువెరుపల్లి, జూలై 1 : తిరుచ్చి పురపాలక కమిషనర్, కౌన్సిల్ సమావేశంలో తాను ప్రవేశించడానికి అనుమతి నిరాకరించినందున సహచర ఉద్యోగులతో కలసి వాకౌట్ చేశారు.

జై ఆంధ్ర, జై తెలంగాణా సదస్సు హెచ్చరిక

(1వ పేజీ తరువాయి)

ఇతరులకు లేదనుకోవడం సదస్సువల్ల సంప్రాప్తమైన ఫలం."

"ప్రధాన మంత్రి నివాస రాష్ట్రాలకి రాయబారులని ఎంపిక చేయబూనినది, ఏమాదినాడు వేసిన ఏర్పాట్లు ఇంకా మంత్రివర్గ పోరాడుకూల పోరాడాయనీ, ఒక్కొక్క రోజులో ఒక్కొక్క మంత్రివర్గం పోతోందనీ అనుభవిస్తున్నట్టు అయినా గ్రహించలేదు మద్దిపంతుల లక్ష్యం" అని శ్రీ విశ్వనాథం వివరించారు.

నేర్పాలు కొరకే పరిక్ష తీసుకున్నా, కార్యాలయ కూడా లేనట్లేనటం అవినేకమని ఆయన అన్నారు. "ప్రధాన మంత్రి కేవలం భజన రాయుళ్ళ మాటలు వింటున్నారు. మట్టూ వేరే పుట్ట గ్రామ కూటమిని గమనించాలి. రాష్ట్ర విభజన కోరే వారికి తెలాభివృద్ధి ఎట్లు ఎక్కువ మక్కువ ఆనక్కి ఉన్నవారు గ్రహించుకోవాలిటు మేము చెప్పేది, దేశానికీ, శాంతికీ, ప్రధాన మంత్రికీ మంచిది" అని ఆయన పేర్కొన్నారు.

ఆరు మాసాల ప్రతీక్ష విభజన కావాలని ఆందోళన చేసిన వారెవరూ, యీ నాడు సమైక్య రాష్ట్రాన్ని కోరటం తెలిసి ఆయన స్పష్టం చేశారు.

ఇప్పుడు ఆంధ్ర ప్రాంతంలో పి. అర్. పి. వెంటరావనవరం లేకుండా కారులో వెళ్ళటానికి వీలు అవుతోందనీ, కాబట్టి ప్రశాంతంగా ఉందని సమైక్యవాది అయిన మాజీ మంత్రి చెప్పడం నిజమైనదిగా ఉందనీ, ప్రజల సమస్యలను కేంద్రం పరిశీలించటం శుభమని ఆయన వివరించారు.

రాష్ట్రపతి పాలన పొడిగించినా, పొడిగించకపోయినా ప్రత్యేక వారులకి నిమిత్తం లేదనీ, ఆంధ్రప్రదేశ్ విభజనే తమ ధ్యేయం అని శ్రీ విశ్వనాథం తెలిపారు.

అధికారపక్షం ప్రతిపక్షంలోని వారు బాయిలోనే బాంబులో ఉందనీ, ఇదుపంటి దోరణి దేశానికి ప్రమాదకరమనీ ఆయన హెచ్చరించారు. "వోట్లు ఇవ్వటం వల్ల వారికి లంచాలు ఆవసరం తగ్గిపోయింది. పాలక పక్షానికి తిరిగి జ్ఞానోదయం కలిగేటట్లు ప్రజలు చేయగలరని ఆశిస్తున్నాను. 4.5 కోట్ల మంది ప్రజలు విభజన కోరితే, రాజనే హక్కు కేంద్రానికి లేదు. విభజన జరుగు సమీప భవిష్యత్ కేంద్రానికి ఉంది. విభజన జరుగక తప్పదు. ఇది అంతరంగిక వివాదం కాదు. రాజనీతి ధర్మం" అని శ్రీ విశ్వనాథం వివరించారు.

సభలకు ప్రధాన మంత్రి, అమె సహచరులు మనస్సులోనే ఉన్నారని ఆయన చెప్పారు.

6 నెలల్లో విభజన జరుగగలదని ఆయన ప్రగాఢ విశ్వాసం వ్యక్త పరిచారు. ఫలితాన్ని లేకుండా చేస్తూన్నందుకు శీఘ్ర ప్రాప్తి తప్పదని ఆయన అన్నారు.

అంతకు ముందు మృత వీరులకు సదస్సు నివాళి అర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.

సదస్సుకి అధ్యక్షత వహించిన తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ బి. సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ, ఆంధ్ర తెలంగాణా పోరాటానికి ప్రజలు మహత్తర పోరాటం సాగించి, రెండు రాష్ట్రాల సాధన కోసం, ఇప్పుడు ఒకే నేదికపైకి రావటం సంతోషకరమైన విషయం అని అన్నారు. ఇప్పుడు సమైక్య పోరాటం జరిపి, ప్రత్యేక రాష్ట్రాలని సాధించుకోవాలనీ, ఆయన ఉద్బోధించారు. స్నేహపూర్వకంగా రెండురాష్ట్రాల ఏర్పాటు తీరుతాయని ఆయన ప్రకటించారు.

టస్మానియా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ రావాడ సత్యనారాయణ స్వాగతం చెప్పుతూ, 1956లో ఆంధ్ర ప్రదేశ్ అవతరణకి తెలంగాణాలో అధిక సంఖ్యాకులు వ్యతిరేకులు అని పేర్కొన్నారు. తాము దోపిడీకి గురి అవుతామని తెలంగాణా ప్రజలు భయపడ్డారనీ, యీ 16 ఏండ్లలో ఆ విషయం యథార్థమని ఋజువు అయిందనీ డాక్టర్ సత్యనారాయణ చెప్పారు.

డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు, శ్రీ కె. వి. రంగారెడ్డి నిరాశ నిస్పృహాలతో మరణించారనీ, ఒక సన్యాసం మోసగింపబడిన డాక్టర్ చెన్నారెడ్డి ఇప్పుడు వివేకంతో వ్యవహరించగలరని తాము విశ్వసిస్తున్నామనీ డాక్టర్ రావాడ పేర్కొన్నారు.

తెలంగాణా ప్రజల ప్రత్యేక రాష్ట్రవాంఛ బలీయమైనదని ఆయన అన్నారు. తెలంగాణాకి జరిగిన అన్యాయాలని ఆయన సోదాహరణంగా వివరించారు.

తెలంగాణా ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడటంవల్ల, ఇక్కడ స్థిర నివాస మేర్పరచుకున్న యే ప్రాంతీయులకీ నష్టంవాటిల్లదని డాక్టర్ రావాడ తెలిపారు. ఆంధ్ర—తెలంగాణాలలో ప్రత్యేక ఉద్యమం చావ లేదని ఆయన స్పష్టం చేశారు. లక్ష్య సాధనకి ఉభయ ప్రాంత ప్రజాప్రతినిధులు సమైక్య కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ గాత సంజీవన్న మాట్లాడుతూ, ప్రత్యేక రాష్ట్రాలను ఏర్పాటు చేసుకుంటే ఆంధ్ర ప్రదేశ్‌లో ఐదుగురు ముఖ్యమంత్రి పదవులు ఏర్పాటు చేయటానికి కేంద్రం పూనుకుంటే, ప్రజలు తిరుగుబాటు చేయగలరని హెచ్చరించారు. కొంత మంది సమైక్యత ముసుగులో స్వార్థం కోసం చేసే వాదాలను ఆయన ఖండించారు. పెద్దమనుషుల ఒడంబడికలు భగ్నం కావటానికి కాంగ్రెసు పార్టీదే బాధ్యత అని ఆయన వివరించారు. ఆంధ్ర తెలంగాణా ప్రజల

అణ్వస్త్రాల ఒప్పందం భారత్ ధృవీకరణ

న్యూఢిల్లీ, జులై 1 : ప్రాంతీయ జలాలకు ఆవల సముద్రగర్భంలో గాని, సముద్రం అట్టడుగునగాని అణ్వాయుధాలను, ఇతర మారణాయుధాలను నిక్షిప్తం చేయడాన్ని నిషేధించే అంతర్జాతీయ ఒప్పందాన్ని ఆమోదించడానికి మంత్రివర్గం నిశ్చయించినట్లు తెలిసింది.

ఇంత వరకు సుమారు 87 రాజ్యాలు ఈ ఒప్పందంపై సంతకాలు చేసినప్పటికీ 36 రాజ్యాలు మాత్రమే దానిని ఆమోదిస్తూ తీర్మానాలు చేశాయి.

ఫ్రాన్స్, చైనా, పాకిస్తాన్, శ్రీలంక, ఇండోనేసియా మొదలైన దేశాలు ఈ ఒప్పందాన్ని వ్యతిరేకించాయి.

మట్టి తైలము (బిటోమెర్) పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు స్వయం నిర్వాయిక సంస్థ ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రి వర్గం నిన్న నిర్ణయించినట్లు తెలిసింది.

ఈ సంస్థ పెట్రోలియం రసాయనిక ద్రవ్యాలశాఖ ఆజ్ఞాయుక్తిలో పని చేస్తుంది.

దీని ఏర్పాటు చేయడంవల్ల విదేశద్రవ్యం పొదుపు కాగలదని అంటున్నారు.

నేపాల్‌లో సెంట్రల్ స్కూల్స్ నొకటి ఏర్పాటు చేయాలని కూడా మంత్రి వర్గం నిశ్చయించినట్లు తెలిసింది. రవాణా శాఖ మంత్రి శ్రీ రాజబహదూర్ నేపాల్‌లో రాయబారిగా ఉండగా ఈ ప్రతిపాదన చేశారు.

యువతి, యువకులు వివాహం చేసుకోదగిన వయస్సును పెంచే ప్రతిపాదనపై కొంత చర్చ జరిగినతరువాతనిర్ణయం వాయిదా వేయబడింది.

డీజిల్ మోటారు పంపే ప్రతిపాదనపై పరిశీలన కూడా వాయిదా వేయబడింది.

స్వల్ప అస్వస్థతకు లోనైన ప్రధానమంత్రి సమావేశానికి హాజరు కానందున వ్యవసాయ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ అధ్యక్షత వహించారు.

కాంగ్రెస్ అధ్యక్షుని రష్యా యాత్ర

న్యూఢిల్లీ, జులై 1 : సోవియెట్ యూనియన్, హంగరీ, బ్రిటన్‌లలో 23 రోజుల పాటు సర్వటించేందుకు కాంగ్రెసు అధ్యక్షుడు డా. శంకర్‌దయాల్‌శర్మ నేడు ఇక్కడ నుంచి బయలుదేరి వెళ్లారు.

శ్రీ శర్మ వెంట ఆయన సతీమణి శ్రీమతి నిమలాశర్మ, ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ అజీజ్ ఇమామ్, పార్టీ పత్రిక "సోషలిస్టు ఇండియా" సంపాదకుడు శ్రీ ఇక్బాల్‌సింగ్ ఉన్నారు.

శ్రీయుతులు ఫక్రుద్దీన్ అలీఅహ్మద్, స్వరణ్‌సింగ్ మరి పలువురు కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, పార్టీ సభ్యులు డా.శర్మకు వీడ్కోలు చెప్పారు.

సోవియెట్ యూనియన్, హంగరీ రాయబారి కార్యాలయాల వ్యవహర్తలు కూడా విమానాశ్రయానికి వచ్చారు.

కంబోడియాలో శాంతి

అమెరికా, చైనా చర్చలు

వాషింగ్టన్, జులై 1: కంబోడియాలో ఆగస్టు 15 లోగా శాంతి ఒప్పందం సాధించడానికి అమెరికా, చైనాలు సంప్రతింపులు జరుపుతున్నవని సెనెట్‌లో డెమొక్రాటిక్ పార్టీ నాయకుడు మైక్‌మాన్స్ ఫీల్డ్ నిన్న ఇక్కడ చెప్పారు.

మొన్న రాత్రి అమెరికన్ కాంగ్రెసు ఆమోదించిన రాజీ తీర్మానం ప్రకారం కంబోడియా పై అమెరికా బాంబింగ్ ఆగస్టు 15 లోగా నిలిపివేయబడవలసివున్నది.

పాకిస్తాన్‌పై భారత్ దాడి చేయకపోతే ఇరాన్ తాటస్థ్యం

టెహరాన్, జులై 1: భారతదేశం పాకిస్తాన్‌పై దాడి చేయకుండా వుంటే తన ఆయుధాలను భారత్‌కు వ్యతిరేకంగా వినియోగించబోనని ఇరాన్ ప్రభుత్వం ఢిల్లీకి హామీ యిచ్చింది.

ఇరాన్‌లో ఆయుధాల అభివృద్ధి గురించి వాటిని భారత్‌కు వ్యతిరేకంగా వినియోగించే అవకాశాలు గురించి అలిండియా రేడియో చేసిన వ్యాఖ్యలకు టెహరాన్ రేడియో సమాధానమిస్తూ పాకిస్తాన్ మరోసారి దుర్మార్గానికి గురి అయితే దానికి సహాయం చేయటంలో ఇరాన్ వెనుకాడదని పేర్కొన్నది.

ఇరాన్‌కు పొరుగున గల మిత్ర దేశమైన పాకిస్తాన్ మళ్లీ దాడికి గురి అయి తన సహాయాన్ని కోరితే ఇరాన్ తప్పకుండా సహాయపడుతుందని టెహరాన్ రేడియో వ్యాఖ్యానించారు.

శ్రీ ఎ. కె. గోపాలన్

కొచ్చిన్, జులై 1 : మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ ఆరోగ్యం నిన్నటికంటె మెరుగుపడినట్లు అయనకు చికిత్స చేస్తున్న వైద్య బృందం ప్రకటించింది.

దీక్షిత్ చర్చలు

(1 వ పేజీ తరువాయి)

దుకూ, సత్వరమే ఒక పరిష్కారాన్ని కనుగొని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాన్ని పునరుద్ధరించటానికి కేంద్రం చొరవ తీసుకోగలదని శ్రీ రిడ్డిల్‌తో సంప్రదించారా తనకు లభించ ప్రాయం నిర్వహించిందని అన్నారు.

శ్రీ కృష్ణారావుతోపాటు మాజీ మంత్రులు సర్వశ్రీ భాస్కరం, శ్రీ రామమూర్తి, పిడూరి సుబ్బారెడ్డి, అనిల్ వెంకటరెడ్డి, పట్టాభి, ఈశ్వరరావు, పి. వి. హనుమంతరావు, అర్. రాజగోపాల్ రెడ్డి, జి. సాంబశివరావు, శ్రీమతి టి. జయప్రద, కాసు సభ్యులు సర్వశ్రీ మర్రి చెన్నారెడ్డి, రాజ రామనాథం, ఎం. ఆర్. పీస్, ప్రభృతులు శ్రీ రిడ్డిల్‌ను కలుసుకున్నారు.

తెలంగాణా సమైక్యవాదులర్నిని మరో సర్వానికి చెందిన మాజీ మంత్రులు శ్రీ జి. రాజారాం, శ్రీ ఎం. మాణిక్‌రావు, ఉపసభాపతి శ్రీ సి. జగన్నాథరావు ప్రభృతులు శ్రీ రిడ్డిల్‌ను కలుసుకొని, తుది పరిష్కార సాధన కృషిలో సహకరించడానికి తాము సిద్ధమేనని బాసాని హామీ ఇచ్చారు. తెలంగాణా ప్రయోజనాలు దెబ్బ తినకుండా ఆంధ్ర స్నేహితులకు అన్యాయం జరగకుండా తుది పరిష్కారం జరపాలని తాము సూచించినట్లు శ్రీ రాజారాం విలేకరులతో మాట్లాడుతూ తెలియజేశారు.

నీటి రక్షణలతో రాష్ట్ర సమగ్ర పరిరక్షించవలసిన వారు తమ వాదాన్ని పునరుద్ఘాటించారు.

సమస్య పరిష్కరించాలని, ప్రజా ప్రభుత్వాన్ని పునరుద్ధరించాలని కేంద్రం ఆతురత చెందుతోందని, ఇందుకు వారు తమ సహకారాన్ని కోరుతున్నారని శ్రీ రాజారాం చెప్పారు.

మాజీ మంత్రులు సర్వశ్రీ సూకల రామచంద్రారెడ్డి, కొండా లక్ష్మణ్ బాపూజీ, కె. చొక్కారావు ప్రభృతులు శ్రీ దీక్షితను కలుసుకున్నారు.

మాజీ మంత్రి కె. విజయ భాస్కరరెడ్డి, సభాపతి శ్రీ పిడతల రంగారెడ్డి, రాజ్యసభలో సభ్యుడు శ్రీ వి. బి. రాజు నిన్నరాత్రి శ్రీ దీక్షిత్‌ను కలుసుకొని సంప్రతింపులు జరిపారు.

కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ పి. వి. కృష్ణారావు (ఎం. ఎల్. సి.) శ్రీ కె. ఎల్. మహేంద్ర(ఎం. ఎల్. సి.) కూడా శ్రీ దీక్షిత్‌ను ఇవాళ కలుసుకున్నారు.

ఒర్పును ఇకేమాత్రం పరీక్షించ వద్దుఅని కేంద్రానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ జూపూడి యజ్ఞనారాయణ మాట్లాడుతూ, దేశంలో ప్రజాస్వామ్యం ఉండదనో నియంతృత్వం కొనసాగుతుందనో తేలిపోవలసిన సమయం ఆసన్నమైనదన్నారు.

ఈ సదస్సుకి సర్వశ్రీ ఎస్. వి. ఎస్. నరసింహారావు, జాగర్లమూడి చంద్రమౌళి, ప్రగడ కోటయ్య, బి. సి. కొండయ్య, కొమరగిరి కృష్ణప్రసాద్‌రావు, మేజర్ రంగస్వామి ప్రభృతులు హాజరయ్యారు.

కృష్ణా జిల్లాలో రు. 10 లక్షలతో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్యక్రమం

మందరు, జులై 1 : షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి రు 10 లక్షల, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి మూడు లక్షల రూపాయలు కేటాయిస్తూ కృష్ణ జిల్లాపరిషత్ ఏడవ స్థాయి సంఘంవారు అమోదించారు.

జిల్లాలో వ్యవసాయ కార్యకలాపాల క్రింద రు 2.75 లక్షలు పశు సంవర్ధక శాఖకింద రు 4.50 లక్షలు హరిజనవాడల విద్యుదీకరణకు లక్ష రూపాయలు, స్వయం వృత్తి పథకానికు రు 4.75 లక్షలు ఖర్చు చేస్తారు.

జిల్లాలోని మెట్ట ప్రాంతాలలోని 9 బ్లాకులలోను 60 చౌక దుకాణాలు ప్రారంభించాలని నిర్ణయించారు. చౌక దుకాణాల్ప్రారంభించే "షెడ్యూల్డ్ కులాల వ్యాపారస్థులకిరెండు వేల రూపాయిలు ఋణం మంజూరు చేయాలని నిర్ణయించారు.

రుద్రపాక, కోరుకొల్లు, వణుకూరు,దొండపాడులో రక్షిత మంచినీటి సరఫరా పథకం ఆవులకు జీవితబీమా సంస్థ నుంచి మూడు లక్షల రూపాయల ఋణం తీసుకోవాలన్న దానిని కూడా ఆమోదించారు.

జిల్లా కలెక్టరు శ్రీ కె. ఎల్. వేణుగోపాల్ అధ్యక్షత సహించారు. (స్వ.వి.)

తనఖా బ్యాంకుల కొత్త పథకాలు

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాదు, జూలై 1 : చిన్న—మధ్యరకం రైతులకు ప్రత్యేకంగా సహాయ పడగల కొత్త పథకాలను భూమితనఖా బ్యాంకులు రూపొందించగలవని అభివృద్ధి బ్యాంకుల సహకార యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఉదయభాసుసింహాజీ ఇక్కడ చెప్పారు.

ఈ యూనియన్ స్థాయీ సంఘం, సర్వ సభ్య సమావేశం గల రెండు రోజులుగాఇక్కడ జరిగాయి.

శ్రీ జి. వి. చంద్రశేఖరరెడ్డి, ఆంధ్రప్రదేశ్ భూమి అభివృద్ధి బ్యాంకు అధ్యక్షుడు సభికులకు స్వాగతం చెబుతూ రాష్ట్రంలో బ్యాంకు అభివృద్ధిని వివరించారు.

— — — ః ః — — —

మంత్రి కె. ఎల్. రావు

మద్రాసు, జులై 1 : కేంద్ర మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు హైదరాబాదు నుంచి కొడైకెనాల్ వెడుతూ నేడిచ్చటికి వచ్చారు.

— — — ః ః — — —

కొట్టాయం, జూలై 1 : కొట్టాయం జిల్లా పాల సప్లయి సంఘంవారు మూడుకోట్ల ఖర్చుతో 50 కుటుంబాలకు సరిపడే పాడిపరిశ్రమ కాలనీని నిర్మించదలచారు. పశువుల దాణా ఫ్యాక్టరీకి కూడా ఏర్పాట్లు చేస్తున్నారు.

నేడే చూడండి! శ్రీధర్ ప్రొడక్షన్స్ వారి జీవితం

తప్పక చూడండి! సురేష్ మూవీస్ జీవనతరంగాలు రామానాయుడు తాతినేని రామారావు
'పసి మనిషిని తల్లోజు- 'అక్కా' అని పిలవ మంటారు! రేపు-'అమ్మా' అనమంటారు! ఇంత అర్థంటుగా బంధుత్వం కల్పుకోవలసిన ఖర్మ నాకేం పట్టలేదు!'

"నా గొంతుకలో అపరిమితమైన బాధపడ్డాను కాని స్పెషల్స్ తీసుకోవటంతో నాకు సత్వరమైన ఉపశాంతి లభించింది"
3 రుచికరమైన గుణకరమైన సువాసనలు
లెమన్ . ఆరెంజ్ రెగ్యులర్
నాదగ్గు మరియు గొంతు నొప్పి స్పెషలిస్టు
డాక్టర్లవల్ల వాడి చూడబడిన స్ట్రెప్సిల్స్ లో
మీకు సత్వరమైన నిశ్చయమైన ఉపశాంతిని కలిగించటానికి 2 ప్రత్యేకమైన యాంటిసెప్టిక్‌లు ఉన్నాయి.
CMBS-50-152 TEL

110 వ రోజు
జగపతి ఆర్ట్ పిక్చర్స్
బంగారు బాబు
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత-దర్శకుడు: వి.బి.రాజేంద్రప్రసాద్ B.Sc.
అన్నపూర్ణ ఫిలింస్ రిలీజ్
ANNAPURNA

శ్రీ రామచంద్రరావు అమరజీవి !! నిండైన విగ్రహం ! పండంటి మనసు ! నిష్కపట ! స్నేహపాత్రుడు ! నిస్వార్థపరుడు! ఈ ప్రపంచంలో తనకు శత్రువే లేడు ఒక్క మృత్యుదేవత తప్ప ! ! జూన్ 10వ తేదీన దుఃఖసముద్రంలో ఆందరినీ ముంచి, అనంతంలో కలిసిపోయాడు! ఆయన ఆత్మకు శాంతికలగాలని ప్రతి వ్యక్తి కోరుతాడు.
రేఖా & మురళీ ఆర్ట్స్ పద్మనాభం.

ది పాలకొల్లు కోఆపరేటివ్ అగ్రికల్చర్ & ఇండస్ట్రియల్ సొసైటి లిమిటెడ్, పాలకొల్లు
వల్లి మ గోదావరిజిల్లా, ఆంధ్ర ప్రదేశ్.
1972—73 స్టాకు నుండి డి — 30 గ్రేడు సంవత్సర 4875 క్వింటాల్స్‌పు కొనుగోలు చేయుటకు స్ప్రీసేల్ షుగర్ ఫైనెస్సు హెల్డర్ల నుండి సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

ఒక్కొక్క వారమునకు విక్రయించు సంవత్సర సుమారు పరిమాణం క్వింటాల్స్‌లో	టెండర్లు స్వీకరించుటకు ఆఖరు తేది	భరాలు అయిన వరకును విజయము పొందిన టెండరులు తీసుకొని వెళ్ళుటకు ఆఖరు తేది.
1218	6—7—1973	7—7—73
1218	9—7—1973	15—7—73
1218	16—7—1973	22—7—73
1221	23—7—1973	31—7—73

పైన తెలిపిన విక్రయించే సంవత్సర యొక్క పైన తెలిపిన పరిమాణము మీదటింగ్ కైపాక్టరీకి స్వేచ్ఛగా లోడి మార్కు చేయబడుటకు అవకాశముండునని టెండర్లు కనుగొనుట. టెండర్లను ప్రతి వారము టెండర్లు స్వీకరించు తేదీలో మధ్యాహ్నం 3 గంటల వరకు స్వీకరించి, అదే రోజులో మ. 3—10 గంటలకు టెండర్లు తెరువబడును. పరిశీలనాక్షము స్ప్రీ సేల్ షుగర్ ఫైనెస్సు ఒరిజినల్ వారిని టెండర్లు దాఖలు పరచవలెను. టెండరు ఫారం, నిబంధనలు, షరతులను ఈ ఆఫీసులో రు. 2—00 లు వెల్లించి పొందవచ్చును.
(సం.) కె. జె. వెంకోబరావు, బి.ఎస్.సి. మేనేజింగ్ డైరెక్టర్.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.